


# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

బుధవారం 29-10-2025 పేజీలు: 17


## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- ప్రజలు ఎవ్వరూ బైటకు రాకూడదు
- శిధిలావస్థలో ఉన్న ఇండ్లల నుండి పునరావసాలకు తరలి వెళ్ళాలి
- ప్రమాదాలను నివారించడానికి రంగంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ఎఫ్ బలగాలు
- ప్రభుత్వ సూచనలు పాటించాలి

6 లో

## సిటీ ఆపరేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్





6వ పేజీలో

# మొంథా తుపాను విలయతాండవం..!



- నగరాన్ని ముంచెత్తిన వాన
- అధికారుల పరివేక్షణ తో తప్పిన ముప్పు
- రోడ్డు సైతం జలమయం
- నెలకోరిగిన భారీ వృక్షాలు
- మొంథా ఎఫెక్ట్ తో నేతల పర్యటన
- తీరం దాటడం తో ఊపిరి పీల్చుకున్న అధికారులు

2వ పేజీలో

## కొండవాలు ప్రాంతాలని వణికిస్తున్న "మొంథా"

- కొండవాలు ప్రాంతాలకు మొంథా తుపాను ముప్పు
- ఎడతెరిపి లేని వర్షాలతో కుంగుతున్న ఇల్లు ..!

2వ పేజీలో

- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్న జనం
- కొండవాలు ప్రాంతాలపై దృష్టి సారించిన అధికార యంత్రాంగం
- అనుక్షణం భయం భయం



## నేడు ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం

- గణనీయంగా పెరుగుతున్న 'స్ట్రోక్' కేసులు!
- అత్యధికంగా 70 శాతం పురుషులకు స్ట్రోక్
- కేజీహెచ్ లో నెలకు సగటున 160 కేసులు
- అవగాహన లోపంతో ప్రాణాలు కోల్పోతున్న వైనం
- అప్రమత్తతే అసలైన మందు అంటున్న వైద్యులు

6 లో

# కొండవాలు ప్రాంతాలని వణికిస్తున్న "మొంథా"

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

మొంథా తుపానుతో విశాఖ నగరంలో విలయతాండవం చేస్తోంది.భారీ వర్షాలతో నగరం అతలాకుతలమవుతుంది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుండపోత వర్షం కారణంగా రహదారులన్నీ చెరువులుగా మారాయి.

లోతట్టు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి.కాలువల నుంచి మురుగు వర్షపు నీరుతో కలిసి జనావాసాల్లోకి ప్రవహిస్తోంది.మొంథా తుపానుకారణంగా చాలా ప్రాంతాల్లో జనం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులు కారణంగా అధికారులు ముందే ప్రజలకు హెచ్చరించడం జరిగింది. అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ఎడతెరిపి లేని వర్షాలతో కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు.గతంలో తుఫాన్ ల కారణంగా విశాఖపట్నం నగరంలో ఉన్న కొండ ప్రాంతాల్లో ఇల్లు కూలి ప్రాణ నష్టం జరిగిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి.ఇప్పటికే కురిసిన వర్షాలకు విశాఖ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి.ప్రాణాపాయం ఉందని తెలిసిన ప్రజలు గత్యంతరం లేని పరిస్థితుల్లో కొండెక్కవలసి వస్తోంది.ప్రతీ ఏటా రుతుపవన వర్షాల మూలంగా కొండచరియలు విరిగిపడటం సర్వసాధారణంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి.గతం వర్షాలకు హనుమంతు వాక పరిధిలో కొండరాళ్లు జారి పడి నానా భీభత్సం సృష్టించిన దృశ్యాలు ఇంకా ప్రజల కళ్లో మెదలాడుతున్నాయి. మొంథా తుపాను పలు వ్యవస్థలపై ప్రభావం చూపింది.కొండచరియలపై నిర్మించుకున్న ఇళ్లకు అత్యంత ప్రమాధం పొంచి ఉంది.కొండపై కట్టిన ఇళ్లకు క్రింది భాగంలో ఉన్న రాళ్ల స్థానభ్రంశం వలన ప్రమాదం పొంచి ఉంది. ఇలాంటి ఇల్లవలన అడవుల క్షీణత, ఆస్తినష్టం,ప్రాణనష్టం,రోడ్లు దెబ్బతినడం, నీటి సరఫరాకు అంతరాయం ఉంటుంది.

**భారీ వర్షంతో ప్రజల ఆందోళన..**

ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగా కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు ఆందోళనకు గురయ్యారు.సోమవారం కురిసిన వర్షాలకు కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఊపిరి బిగపట్టి జీవించారు.

**గోపాలపట్నంలో అదే పరిస్థితి:** గోపాలపట్నం ప్రాంతంలో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం.గత రెండు రోజులుగా వర్షాలు భారీగా కురుస్తూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గతంలో రామకృష్ణనగర్ కాళీమాత గుడి దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ప్రస్తుతం పలు ఇళ్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.మిగతా ఇళ్లకూ ప్రమాదం పొంచి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. గోపాలపట్నంలో చాలా ఇళ్లు కొండవాలు ప్రాంతంలోనే ఉంటాయి. కొండదిగువన కూడా పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**ప్రమాదకర ప్రాంతాలు..**

విశాఖ నగర నడిబొడ్డున తూర్పు నుంచి ఇటు పశ్చిమ నియోజకవర్గం వరకూ అటు గాజువాక పెందుర్తిలోనూ కొండవాలు ప్రాంతాల్లోనే ఎక్కువగా ఇళ్లు వెలిసాయి. కొండచరియలు విరిగిపడితే ఇక అంతే. ప్రాణాలు మిగలవు. అయినా వేరే దారి లేక అక్కడే చాలా మంది జీవిస్తున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం మొదలుపెట్టి ఉత్తర నియోజకవర్గం, పశ్చిమ నియోజకవర్గం, పెందుర్తి, గాజువాక ప్రాంతాల్లో ఎక్కువగా కొండవాలు ప్రాంతాలు ఉన్నాయి.రెండు దశాబ్దాల

నుంచీ ఇక్కడ పక్కా ఇళ్ల నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా.. వీరి సమస్యలు మొదటికి రావడం పరిపాటి అవుతోంది. వర్షాలు పడినప్పుడల్లా ఇక్కడ బితుబితుకుమంటూ ఉండటమే. తూర్పు నియోజకవర్గంలోని హనుమంతువాక, హెచ్ బీ కాలనీ చివర్లలో, పశ్చిమ నియోజవర్గంలోని గోపాలపట్నం, పెందుర్తి పరిధిలోని సింహాచలం భూముల్లో.. ఇటు నార్త్ నియోజవర్గంలోని కైలాసపురం, మురళీనగర్ ప్రాంతాల్లో కొండవాలు ఇళ్లు ఉన్నాయి.

**ప్రమాధమని తెలిసినా అక్కడే నివాసాల ఏర్పాటు..**

వానాకాలం కాలం వస్తే కొండ వాలు ప్రాంతమంతా వణకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నివాసానికి అనువైన ప్రాంతాలు లేకపోవడంతో ప్రమాదమని తెలిసినా ఆక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ వానాకాలం వస్తే మాత్రం వారంతా బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొనడంతో తప్పనిసరిగా కుటుంబాలతో అక్కడే ఉండాల్సి వస్తుంది.

**ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితులు..**

కొండవాలు ప్రాంతాలలో చాలామంది అక్కడ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లు కట్టుకున్నవే. ఇక ఈ ఇళ్లకి మార్గం వేయడానికి రోడ్డు నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇదే ఇప్పుడు ప్రమాదకరంగానూ మారుతోంది.కొండవాలు ప్రాంతంలో కొన్ని చోట్ల రిటైనింగ్‌వాల్ నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాలకు మట్టి జారి ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందని ఈ ప్రాంతాల నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఒత్తిళ్లకు లోనై బలహీనపడి కొండచరియలు జారి పడుతున్నాయి.. ఏటవాలు,పెళుసైన రాళ్లు ఎక్కువగా ఉండే ప్రాంతంలోని కొండచరియల ఘటనలు ఎక్కువగా

**జాగ్రత్తలు తీసుకోవాలి..**

కొండ ఇంటి భూవినియోగాన్ని సాధ్యమైనంత వరకు అరికట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.కొండచుట్టూ గోడను నిర్మిస్తే-కిందపడిన రాళ్లు ఎక్కువ దూరం విస్తరించకుండా రక్షణ కవచంగా పనిచేస్తుందని అంటున్నారు. స్థానిక వర్షపాతం,నేల లోపల భూగర్భ జలపీడనం,కంపనాల కదలికలు,ఏటవాలు అస్థిరతల్ని విశ్లేషించే సెన్సార్ ఆధారిత వ్యవస్థలు అందుబాటులో ఉండాలని పేర్కొంటున్నారు.ప్రమాదాలు జరిగే ప్రమాదకరమైన పటాలను తయారు చేసి ప్రదర్శించాలని, కొండచరియలు విరిగి పడటానికి కారణమయ్యే అంశాలపై అవగాహన పెంచితే ప్రజలూ జాగ్రత్తలు తీసుకుంటారని చెబుతున్నారు.నగరంలో భారీ వర్షాలు కారణంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడితే ప్రమాద ముప్పు తగ్గే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్నారు.

# మొంథా తుపాను విలయతాండవం..!









**విశాఖపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావంతో విశాఖపట్నం నగరంతో పాటు జిల్లా మొత్తం సోమవారం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం స్థంభించింది.

ఏకధాటిగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలతోపాటు కొండవాలు ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యి భయాందోళన గురయ్యారు కొండ ప్రాంతంలో మట్టి పెళ్ళలు విరిగిపడి రోడ్ల మీదకు వచ్చి పడ్డాయి ఎక్కడికక్కడ చెట్లు కూలిపోయాయి కాలువలన్నీ పొంగిపొర్లి రోడ్లన్నీ జలమయమయ్యి చెరువులను తలపించాయి. చాలా చోట్ల ఇళ్లల్లోకి నీరు చెరి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు ముఖ్యంగా పట్టణ శివారు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు మహాప్రళయంగా మారిన పరిస్థితి కనబడింది కొన్నిచోట్ల కాలువలకు గండి కొట్టే పరిస్థితి ఏర్పడింది అధికారులు ఎక్కడెక్కడ అప్రమత్తతో వ్యవహరించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటూ కొండవాలు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు జీవీఎంసీ అధికారులు పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాను ప్రభావంతో ఎక్కడికక్కడ పడిపోయిన చెట్లను యుద్ధ ప్రాతిపదిక తొలగిస్తూ ప్రజలు ఎవ్వరిని బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండేటట్లు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ ఒక్కరోజు ప్రజలందరూ అప్రమత్తతో ఉంటే ఈ గండం నుంచి గట్టెక్కినట్లే భావించాలి.



# పెద్దిపాలెం హైవే మరమ్మత్తు పనులను పరిశీలించిన సిపి

**– మొంథా తుపాను తో చెరువుల గా మారిన రహదాలు**

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**



తుఫాను కారణంగా ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలో పెద్దిపాలెం వద్ద హైవే పై నీరు నిలవడం వలన వాహన రాక పోకలకు అంతరాయం ఏర్పడకుండా చేపట్టిన మరమ్మత్తు పనులను విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్వయముగా పర్యవేక్షించారు. అనంతరం సంబంధిత నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి,అక్కడి పోలీసు అధికారులకు తగు అదేశాలు జారీ చేశారు. అలాగే ఆనందపురం పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించారు, స్టేషన్ పరిసరాలను గమనించి, పలు సూచనలను జారీ చేశారు. అదేవిధంగా ఆనందపురం కొండ పై గల పోలీసు కమ్యూనికేషన్ రిపీటర్ ను ఒకటిన్నర కిలోమీటర్లు కాలినడకన చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించి, మొబైల్ నెట్ వర్క్ పనిచేయని యెడల తగు పవర్ బ్యాక్అప్ ఉన్నదీ లేనిదీ గమనించారు. తుఫాను నేపథ్యంలో కమ్యూనికేషన్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ఉండేటట్లు అవసరమగు చర్యలపై సిబ్బందికి అదేశాలు ఇచ్చారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పోలీస్ కమిషనర్ నేరుగా వెళ్లి ఆ సమస్యను పరిశీలించి, తనని పరిష్కరించేందుకు



ఆవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా పని చేస్తూ ఇతర పోలీసు అధికారులకు ఆయన ఆదర్శంగా నిలుస్తూ ఉంటారు.తుఫాను నేపథ్యంలో కూడా ఆయన వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ ఇటువంటి సమస్యలు ఏర్పడకుండా వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

# ఆచార్య లలిత భాస్కరిని అభినందించిన ఏయు విసి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు డి. లలిత భాస్కరి కి విద్యారత్న పురస్కారం లభించిన సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ నేడు ఆయన కార్యాలయంలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఇటీవల హైదరాబాదులోని టీ హబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డు- 2025 ల వేడుకల్లో భాగంగా ఏఐసిటిఈ సి.ఓ.ఓ డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్, జెఎన్టియూ కాకినాడ వీసీ ఆచార్య సి.వి.ఆర్.కె.ప్రసాద్ లు ఈ పురస్కారాన్ని లలిత భాస్కరి కి అందించారు. ఈ సందర్భంగా ఆచార్య లలిత భాస్కరిని ఏయూ ఆచార్యులు, అధికారులు అభినందించారు.

# ఏపీఈపీడీసీఎల్‌లో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం



**విశాఖపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** అవినీతి రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఏపీఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా "విజిలెన్స్.. మన భాగస్వామ్య బాధ్యత" అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత ప్రతిజ్ఞ ను ఎలక్ట్రానిక్ విధానంలో స్వీకరించి, ధ్రువీకరణ పత్రం పొందినట్లు తెలిపారు. "అవినీతి రహిత సంస్థను నిర్మించడంలో ప్రతి ఉద్యోగి సమష్టి కృషి చేయాలి. అన్ని సందర్భాల్లోనూ నిజాయితీ, పారదర్శకత మరియు సమగ్రతకు కట్టుబడి ఉండడం ద్వారా సంస్థ ప్రతిష్ఠను పెంచవచ్చు" అని ఆయన సూచించారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాల ఉద్యోగులు ఈ-ప్లెడ్జ్‌లో పాల్గొని అవినీతి వ్యతిరేక పోరాటానికి తమ మద్దతు తెలపాలని రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు.

# మెడికవర్ లో ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం



**ఆరిలోవ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం పురస్కరించుకుని మెడి కవర్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ థీమ్ ప్రతి నిమిషం లెక్కించబడుతుంది అని ఇది స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం అత్యవసర వైద్య సేవలు గురించి వివరించారు. ముఖం వాలిపోవడం, చేయి బలహీనత ఇబ్బంది, స్ట్రోక్ తీవ్రతను తగ్గించడానికి కోలుకునే ఫలితాలను మెరుగుపరచడానికి అత్యవసర చికిత్స అవసరం అన్నారు. మరియదాసు అనే వ్యక్తి తీవ్రమైన స్ట్రోక్ కారణంగా పాక్షిక పక్షవాతం వచ్చిన ఆయన మెడికవర్ యొక్క వేగవంతమైన స్ట్రోక్ ప్రతిస్పందన, నిరంతర పునరావాస చికిత్సల ఫలితంగా ఇప్పుడు ఎవరి సహాయం లేకుండా నడుస్తున్నారు.మరొకరు శ్రీ ఆర్. వెంకటేష్ (45) స్ట్రోక్ కారణంగా క్లిష్ట పరిస్థితిలో ఉన్న ఆయన సకాలంలో క్రమబద్ధమైన పునరావాసంతో తిరిగి తన ఉద్యోగ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. మెడికవర్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్. సత్యా రావు మాట్లాడుతూ సమయమే మెదడు మొదటి గంటలో చర్య తీసుకోవడం ఒకరి ప్రాణాన్ని కాపాడి, శాశ్వత వైకల్యాన్ని నివారించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డా. టి సురేష్, డా. కే సురేష్, డా. దలై, డా.వినయ్ భూషణ్, డా. పవన్, డా. అనిల్ దేవర,డా. అరుణ్ కుమార్ సెంటర్ హెడ్ ఈ ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా, ఆసుపత్రి హెచ్చరిక సంకేతాలను ప్రజలు త్వరగా గుర్తించి, వెంటనే వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేసారు.

# సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను పరిశీలించిన మేయర్

- -ముందస్తుగా జీవీఎంసీ యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది
- -అత్యవసరమైతే గానీ ప్రజలు బయటికి రావద్దని తెలిపాం
- -75 పునరావాస కేంద్రాలు ఏర్పాటు.
- -లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియ
- – నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నగరములో మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు జీవీఎంసీ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మలతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన చాంబర్లో గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, అందరు జోన్ల కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫానును ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గాజువాక శాసనసభ్యులతో గాజువాక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల్లో అవసరమయ్యే చర్యలు జీవీఎంసీ తీసుకుందని, గాజువాక జోనల్ కార్యాలయంలో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఎటువంటి విపత్తులైన ఎదుర్కొనేందుకు అవసరమయ్యే జెసిబిలు, సిబ్బంది, జివిఎంసి సిద్దంగా ఉంచిందన్నారు. అలాగే జోనల్ కమిషనర్ల తో మాట్లాడుతూ తుఫాన్ తీవ్రత పై చర్చించి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలని, తుఫాన్ తీరం దాటే సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున అవసరమైతే తప్పా ప్రజలు బయటికి రాకూడదని ముందుగా ప్రజలకు తెలియజేశామన్నారు. అన్ని జోన్ల పరిధిలో 75 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించడం జరుగుతుందన్నారు. సముద్ర తీరం వెంబడి బలమైన గాలులతో కూడిన అలలు ఎగిసిపడుతున్నందున ప్రజలు, మత్స్యకారులు సముద్రంలోకి దిగరాదని తుఫాన్ పై అసత్య ప్రచారాలను, వదంతులను నమ్మరాదని, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రజలకు సూచించాలని జోనల్ కమిషనర్లకు మేయర్ ఆదేశించారు.

# 12 వ వార్డు లో వైసీపీ నేతలు పర్యటన



**ఆరిలోవ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12 వార్డు బీసీ కాలనీ కొండ ప్రాంతంలో కొండ చరియలు విరిగి పడటం వలన ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో విశాఖ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ,విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆ ప్రాంతాన్ని పర్యటించారు. సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకి తెలియజేశారు. ఆయనతోపాటు రాజబాబు , మందారెడ్డి ,బొండా ఉమా మహేష్ ,వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ బూత్ కన్వీనర్ సర్వసిద్ధి అచ్చిబాబు ,బంధం శ్రీను ,ఈగల బుజ్జి ,అర్జున్ ,వరహాలు ,సత్యనారాయణ ,వినోద్ ,కిరణ్ , వార్డు సీనియర్ నాయకులు కొల్లి అప్పారావు,సర్వసిద్ధి వెంకట్రావు,మండల వాసు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్లంకి సర్వీస్ రోడ్డు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన కమిషనర్ శంకబ్రత బాగ్చి



**అనందపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం వెల్లంకి సర్వీస్ రోడ్డు వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలక కు రోడ్లు కాలువలు చెరువులు మహాప్రళయం ఉన్నాయి. కొన్నిచోట్ల కాలువలు గండ్లు కొట్టే పరిస్థితి ఏర్పడింది అధికారులు అప్రమత్తతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సకాలంలో చర్యలు చేపట్టారు. గుడిలోవ చానల్ కాలువ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం తెల్లవారుజామున ఛానల్ కాలువ నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో కాలు పైనుండే రోడ్డు మీదగా కాలువలే ప్రవహించింది. అందిన సమాచారం మేరకు అప్రమత్తమైన అధికారులు వెంటనే జెసిబి తో కాలువను పూర్తి స్థాయిలో శుభ్రపరిచారు. అలాగే కొంతవరకు గండి కొట్టేయడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలక్కుండా స్థానిక పంచాయతీ అధికారులు నాయకులు చొరవ తీసుకొని పనులు చేపట్టారు. వర్షాలు నేపథ్యంలో అధికారులు పోలీసు యంత్రాంగం మండలంలో ముంపునకు గురి అయిన ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టి ప్రజలకు సలహాలు చూసిన చేశారు. జాతీయ రహదారి వెల్లంకి సర్వీస్ రోడ్డు వద్ద నీటి ప్రవాహాన్ని నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి పలు అధికారులతో పరిశీలన చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి ఎంత వెంటనే అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికనా నీటి ప్రవాహాన్ని దారి మళ్లించే కార్యక్రమం చేశారు. డిపిఓ శ్రీనివాస్ ఎసిపి అప్పల రాజు స్థానిక సిఏ సిహెచ్ వాసు నాయుడు పాల్గొన్నారు.




## మొంథా తుఫాను ప్రభావంతో నగర పాలక సంస్థ అప్రమత్తం

### : పెద్దచెరువును పరిశీలించిన కలెక్టర్



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు విజయనగరం నగర పాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తమైంది. నగర వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు, ఉద్యోగులు, వార్డు సచివాలయాల కార్యదర్శులను అందుబాటులో ఉండేలా చేసింది. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్ని ఏర్పాట్లు చేశారు. పెరుగుతున్న వరద నీరు ఉధృతిని దృష్టిలో నగరంలోని పెద్దచెరువును జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. భారీ వర్షాలవల్ల పెద్దచెరువు పొంగి పొరలుతున్న కారణంగా నీటి మట్టం పరిస్థితి, నీటిని బయటకు పంపించే కాలువల గురించి కమిషనర్ నల్లనయ్యను అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని, గండి పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించారు. పెద్దచెరువు నీరు లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డుపైకి రాకుండా తగిన చర్యలను తీసుకుంటున్నామని కలెక్టర్ కు కమిషనర్ వివరించారు. మంగళవారం ఉదయం నుంచే అనేక ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను సమీక్షించిన కమిషనర్ నల్లనయ్య పెద్ద చెరువు, నీలాటి చెరువు, కోమటి చెరువులను ఈఈ పిఎస్ వివి ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే కాలువల వల్ల ప్రజల రాకపోకలకు, దైనందిన కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం, ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెరువుల్లోకి చేరిన వరద నీటిని ఎప్పటికప్పుడు ఇతర మార్గాల ద్వారా బయటకు పంపే ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు.

# మా ఎమ్మెల్యే గారెక్కడ....

### – అదితి గజపతిరాజుకు నగర ప్రజల సూటి ప్రశ్న

**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నగరంలో విస్తారంగా వర్షాలు కురుస్తుంటే ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు జాడ కనిపించలేదని నగర ప్రజలు వాపోతున్నారు. మా ఎమ్మెల్యే గారు ..ఎక్కడ ఉన్నారంటూ వారు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పర్యటించి,వరద సహాయక చర్యల్లో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేస్తే విజయనగరం ఎమ్మెల్యే మాత్రం కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విపత్తుల సమయంలో ముందు ఉండి, అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపించాల్సిన ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం దారుణమని వారంటున్నారు.



### : కలెక్టర్, ఎస్పీ, కమిషనర్ పర్యటన

రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరికలతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం ఒకవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తే, మరోవైపు జిల్లాలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో వరద సహాయక చర్యల్లో పాల్గొంటే, విజయనగరం ఎమ్మెల్యే మాత్రం కనిపించకపోవడం విచిత్రంగా ఉందని వారు విమర్శిస్తున్నారు. నగరంలో వరద సహాయక చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్ దామోదర్,నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పర్యటించారు. భారీగా కురుస్తున్న వర్షాలతో పెద్ద చెరువులో పెరుగుతున్న నీటిమట్టం పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.

### – అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే నివేదిక

విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన సమయంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తమ నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఒక నివేదిక అందజేశారు. నియోజకవర్గంలో వివిధ ప్రజాసమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తీసుకువెళ్లారని టిడిపి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న" గని బంటా".!

### అధికారుల పర్యవేక్షణలో గని బంటా రహదారి.!

### ప్రమాదం జరిగితే బాధ్యులు ఇంజనీరింగ్ అధికారులే.!

**మెరకముడిదాం, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** గత ఏడాది కాలంగా,చెల్లాపురం చినరవ్వాం గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న"గని బంటా" పక్కనున్న" తారు రోడ్డు" ఇప్పుడు మొంతా తుఫానుకు పూర్తిగా ధ్వంసమయి గని బంటా లో కలిసి పోయే పరిస్థితి ఉంది. ఏ క్షణాన ఏమి జరుగుతుందో నన్న భయానక వాతావరణం చినరవ్వాం ప్రజల్లో ఏర్పడింది. తారు రోడ్డు పక్కనే ఉన్న ఈ గని బంటా ఆ రహదారి గుండా వెళ్ళే వారిని మృత్యు ఒడిలోకి ఆహ్వానిస్తోంది. అధికారులు కాసులకు కక్కుర్తి పడి వెయ్యి అడుగులు లోతు ఉన్న గని బంటా పక్కగా ఆనుకొని బీటీ రోడ్డు కు అనుమతులు ఇచ్చి ప్రమాదాలులను కొని తెచ్చి పెట్టారు. దీనిపై గ్రామస్తులు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన దిక్కూ, దివానం లేకుండా పోయింది. రోడ్డు వేసిన ఆరు నెలలకే రోడ్డు గని బంటా లోకి కొట్టుకుపోయింది. అంటే అధికారుల ధన దాహానికి ఇంత కన్నా నిదర్శనం ఏముందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది వర్షాలకు రోడ్డులో సగ భాగం కొట్టుకుపోయింది. అప్పటి నుంచి నిరంతరం ఈ రోడ్డు మార్గాన ప్రయాణిస్తున్న విద్యార్థులు, వాహన దారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని, భయానక వాతావరణం ఆవరించి ఉన్న తరుణంలో పుండు మీద కారం చల్లినట్లు ఇప్పుడు మొంతా తుఫాను ముంచు కొచ్చింది. దీంతో మిగిలిన ఉన్న ఆ కొద్ది రోడ్డు కూడా మరి కొద్ది రోజుల్లో గని బంటా లో కలిసి పోయే పరిస్థితి ఉంది. గని బంటా పక్కనుండే తారు రోడ్డు వేస్తే కొన్ని నెలలకే బంటాలో కలిసిపోద్దని తెలుసి కూడా రహదారి నిర్మాణం చేపట్టిన ఇంజనీరింగ్ అధికారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తుంది. ఆ దిశగా సాధ్యాసాధ్యాలును పరిశీలిస్తున్నట్లు తెలియ





వచ్చింది..ఏదైనా ప్రమాదం సంభవిస్తే దీనికి ఇంజనీరింగ్ అధికారులే పూర్తి బాధ్యులు కావలసి వస్తుందని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది మొంతా తుఫాను బీభత్సానికి ఉన్న రోడ్డు కూడా గని బంటాలో ఏ క్షణాన కలిసిపోయి పెను ప్రమాదం సంభవించే పరిస్థితి ఉంది. మొంతా తుఫాను పరిస్థితి లు అంచనా వేసేందుకు మంగళవారం వచ్చిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర రావు ఈ సమస్యపై తీవ్రంగా స్పందించారు. తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఎపిడిఓ బాస్కర రావు, ఎమ్మార్వో ఎ.సులోచన రాణి మంగళవారం చెల్లాపురం పంచాయతీ కార్యదర్శి, గెద్ద. సంతోష్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పృధ్వీరాజ్, విఆర్ఓ శ్రీనివాసరావు లకు రోడ్డు లో ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టమని ఆదేశాలు ఇచ్చారు. వారి ఆదేశాలతో మంగళవారం, కార్యదర్శి సంతోష్ కుమార్, వీఆర్వో శ్రీనివాస్ రావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పృధ్వీరాజ్, వీఆర్ఎ భాస్కరరావులు ప్రమాద హెచ్చరికలు సూచించే తాత్కాలిక చర్యలు చేపట్టారు. మొంతా తుఫాను బీభత్సానికి ఆ గ్రామానికి వాహనాలు రాకపోకలు ఆపేశారు. పాఠశాల విద్యార్థులు కూడా వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే జరగబోయే ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుంది.



# విధుల్లో సైనికుల్లా! ఏపీఈపిడీసీఎల్ లైన్మెన్ లు..!

### తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర విధుల్లో లైన్మెన్లు.!

### ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం.!!

**మెరకముడిదాం, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** మొంతా తుఫాను ప్రభావం చూపే ప్రాంతాల్లో సీనియర్ లైన్మెన్ వెంకట నాయుడు సారథ్యంలో మండల ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్లు మోహరించి ఉన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితి తులను అయినా ఎదుర్కొనేందుకు సుశిక్షితులైన సైనికుల్లా సిద్ధంగా ఉన్నారు. 80- 90 వేగంతో వీస్తున్న వీదురు గాలులను లెక్కచేయకుండా, విధుల్లో పాల్గొనివిద్యుత్ కు ఒక క్షణం కూడా ఆటంకం లేకుండా, చూస్తున్న వీరిని పలువురు అభినందిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎదుగుబొదుగులేని బ్రతుకులు వారివి. అత్తెసరు జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న దయనీయ పరిస్థితి వారిది. విధినిర్వహణలో పగలూ రాత్రీ చూడరు. కర్తవ్య పాలనలో ఎండావానా పట్టించుకోరు. వానే రానీ, వరదే పొంగని, మెరుపే రానీ, ఉరుమే ఉరమనీ అధికారుల అదేశాలే శిరోధార్యంగా భావిస్తారు. ఎంత కష్టమైనా అప్పగించిన పనిని పూర్తిచేయందే వెనుదిరగరు. ఒక్కమాటలో చెప్పాలంటే, సుశిక్షితులైన సైనికుల మాదిరిగా సేవలు అందిస్తుంటారు. వారెవరో కాదు, మండలంలో విద్యుత్తు విభాగంలో పనిచేస్తున్న లైన్ మెన్లు. వీరంతా సుమారు దశాబ్దం క్రితం చీపురుపల్లి ఆర్ఈసీఎస్ ద్వారా నియమించబడిన వారే. మొన్నామధ్య ఏపీ ఈపీ డీసీఎల్ పరిధిలోకి మారారు. అయినా, వీరి తలరాతలు మారలేదు. అదే వేతనం.. రెట్టింపు పనిభారం. కానీ, విధినిర్వహణకు వచ్చేసరికి రాజీపడే ప్రసక్తే లేదు. అర్ధరాత్రయినా, అపరాత్రయినా సేవలకు అంతరాయం కలిగింది అనే విషయం తెలిస్తే చాలు అక్కడ వాలిపోతారు. ఇళ్లల్లో వెలుగులు వచ్చేవరకూ వెనుకడుగు వేయరు. ఈక్రమంలో, ఎన్ని కష్టాలు ఎదురవనీ, ప్రాణాపాయం పొంచి ఉండనీ ఆదరరు- బెదరరు. ఈ విషయంలో మండలంలోని అందరు లైన్ మెన్లు ఒకటే. విధి నిర్వహణను దైవంగా భావిస్తారు. పనిలో ఆనందాన్ని వెతుక్కుంటారు. నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి అనే పదాలకు ప్రతిరూపంగా బాధ్యతలను నిర్వర్తిస్తుంటారు. ఇందులో భాగంగా, గత వారం రోజులు నుంచీ తుపాను డ్యూటీలో తలమునకలుగా ఉన్నారు. ఎక్కడా విద్యుత్తు సేవలకు అంతరాయం కలగకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. అలుపు- సొలుపు లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారులు అదేశించడమే తరువాయి. అక్కడ వాలిపోతున్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. ఉద్యోగ బాధ్యతలను బరువుగా భావించే వారు ఉన్న ఈరోజుల్లో, ఇంత అంకితభావంతో పనిచేస్తున్న వారు అరుదుగా ఉంటారని పలువురు వారి సేవలను ప్రశంసిస్తున్నారు. ఇదే విషయాన్ని లైన్ మెన్లు వద్ద 'మేజర్ న్యూస్' సూర్య ప్రస్తావించగా, సిన్సియర్ గా సేవలు అందిస్తే అంతకు మించిన సంతృప్తి ఉండదని వారు ఏక కంఠంతో చెబుతున్నారు. అత్యవసర విభాగంలో నిరంతరం సేవలు అందిస్తున్న లైన్మెన్లు కు హేట్సాఫ్ చెప్పాల్సిందే.

# రేపటి నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**– కనీసం మద్దతు ధర రూ.8,110**

**– వెల్లడించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**అమరావతి, అక్టోబర్ 28 మేజర్‌న్యూస్:** రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను రేపటి నుంచే ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో, రైతులు నష్టపోకుండా ఉండేందుకు గాను, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే ప్రత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగైనట్లు, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్ లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత "కపాస్ కిసాన్" యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ ప్రకారం సిసిఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని కోరారు. ఇందుకోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ, వీఏఏ లు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించి, కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.



# పట్టణ వీధులు జలమయం

**– నిలిచిన నీటితో ఇబ్బందులు**

**– ప్రభుత్వ ఆఫీసుల చెంత తప్పని చింత**

**– పట్టని అధికార యంత్రాంగం**

**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని వీధిలో వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక గాంధీ నగర్ నాలుగో వీధిలో జె సి హెూమ్ లో నుండి వర్షపు నీరు వచ్చి చేరడంతో రోడ్డు మునిగి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వర్షం కురిసిన ప్రతిసారి వారం రోజులు పాటు నీరు నిలిచి, దుర్వాసన, దోమలతో, పందుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలియజేశారు. ఇక్కడ ఉన్న మ్యాన్ హెూల్ ఓపెన్ చేస్తే నీరు నిలవ లేకుండా దిగువ ప్రాంతానికి వెళ్ళిపోతుంది. గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ పోస్ట్ ఆఫీస్ మధ్య మార్గంలో వర్షపు నీరు నిలవడంతో ప్రజలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆఫీసుల చెంత నీరు నిలిచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సిబ్బంది స్పందించకపోవడం విడ్డూరమని విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి ఈ సమస్య తప్పడం లేదని వారన్నారు. అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక బొంతల వీధి, గాంధీ నగర్ రెండు మూడు వీధులలో వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నారు. జయలక్ష్మి నగర్ ప్రాంతంలో రాజుల చెరువు నీరు, వర్షపు నీరు కలిసి దుకాణాలలో ప్రవేశించడంతో కిరాణా దుకాణంలోని సామాన్లన్నీ తడిసి ముద్దయి వ్యాపారి నష్టపోయారు. శ్రీరామ్ నగర్ ప్రాంతంలో వర్షపు నీరు డ్రైనేజ్ వాటర్ కలిసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీధివాసులు తెలియజేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి డ్రైనేజ్ పనులు నిరుపయోగంగా మారాయని, వీధి ముఖ ద్వారంలో ఉన్న అడ్డంకులు వల్ల వర్షపు నీరు డ్రైనేజీ నీరు దిగు ప్రాంతానికి వెళ్లడం లేదని స్థానికులు తెలియజేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ఇబ్బందులపై ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.





## ఉద్యోగ సర్వీసులో ఎలాంటి పొరపాట్లు చేయరాదు

**: జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు**



**శ్రీకాకుళం, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** ఉద్యోగ సర్వీసులో ఎలాంటి పొరపాట్లు చేయరాదని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అక్టోబరు 27 నుండి నవంబరు 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ ఎవేర్ నెస్ వీక్ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఉద్యోగి ఉద్యోగం పట్ల శ్రద్ధగా పనిచేయాలి ఎలాంటి లంచాలకు తావు ఇవ్వకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎసిబి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వి. రమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎసిబి డిజిపి ఆదేశాల పై అక్టోబరు 27వ తేదీ నుండి నవంబరు 2వ తేదీ వరకు ఏసీబీ విజిలెన్స్ ఎవర్నెస్ ప్రోగ్రాం భాగంగా ప్రతిజ్ఞ అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సర్వీసులో ఎలాంటి లంచాలకు అలవాటు పడకుండా ఉండాలన్నారు. దీని వలన సర్వీసులో ఎన్నో ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. విజిలెన్స్ ఎవేర్ నెస్ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, శ్రీకాకుళం జిల్లా ఎసిబి ఇన్స్పెక్టర్స్ ఎస్.వి.రమణ, కె. భాస్కరరావు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితి.. అప్రమత్తంగా ఉండండి..

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విజ్ఞప్తి**

**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ తుఫాన్ తీవ్రత దృశ్య సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. పోలాకి మండలం తీర ప్రాంత వాసులు మొంథా తుఫాన్ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ ప్రభావము ఎక్కువగా ఉందని, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు వీధుల గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సముద్రంలో రాకాసి అలలు ఎగిసిపడే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని, ప్రజలకు సహాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు, విపత్కర సమయంలో ప్రజలందరూ తమ వంతు సహాయం అందించాలని, ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాల్లో తప్ప ఇల్లు విడిచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని, తుఫాన్ తీవ్రత దృశ్య అధికారులకు సహకరించాలని, ఆదేశాలను సలహాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.






## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదు**

**– ఇన్ చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్ చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి బందరువానిపేట, మొగదలపాడు, తదితర తీర ప్రాంత గ్రామాలను ఆయన సందర్శించారు. తీర ప్రాంతానికి దగ్గరలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదన్నారు. శిథిలావస్థ గృహాల్లో నివాసం ఉండరాదని చెప్పారు. తీర ప్రాంత గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. బందరువానిపేటలో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులను ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. మొగదలపాడు లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అన్ని మందులు ఉన్నది లేనిది అడిగి తెలుసుకొని ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో గార మండలం తహసీల్దార్ చక్రవర్తి, ఎంపిడిఓ, సిఐ పాపినాయుడు, ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో సీమెన్ మృతి

**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గుల్లవానిపేట గ్రామానికి చెందిన కారి రామచంద్రరావు (41) మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో గుల్లవానిపేట గ్రామం లోని తన ఇంటి వద్ద, దీపావళి పండగ సందర్భంగా తన ఇంటి పైన ఏర్పాటుచేసిన సీరియల్ లైట్లు తీసేందుకు మేడ పైకి వెళ్లి తీస్తుండగా, తీస్తున్న సీరియల్ లైట్లు మేడకు దగ్గరలో ఉన్న వీధి యొక్క స్ట్రీట్ లైన్ వైర్లకు తగలడంతో రామచంద్రరావు కు కరెంట్ షాక్ తగిలి, క్రింద తడిగా ఉండడంతో వైర్లు చేతికి, శరీరంకు చుట్టుకోగా శరీరం పైన కాలిన గాయాలు అయినవి. తన భార్య గ్రామస్తుల సహాయంతో 108 అంబులెన్స్ లో నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా డ్యూటీ డాక్టర్ వైద్య పరీక్షలు చేసి సుమారు 12 గంటల ప్రాంతంలో మరణించినట్లు తెలియజేశారు. చనిపోయిన కారి రామచంద్రరావు కు ఒక పాప (ఆద్య 18 నెలలు), ఒక బాబు (పార్థసారథి 8 సం") ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ తెలియజేశారు.మొంథా తుఫాను ప్రభావం వాళ్ళ కురుస్తున్న వర్షాలు కారణంగా ఎలెక్ట్రికల్ ఫోల్స్ ను, ఇంటి ముందు నుండి వెళ్ళే స్ట్రీట్ లైన్ వైర్లకు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర సమయాల్లో తప్ప ఆరు బయట తిరగరాదని ఎస్సై రంజిత్ విజ్ఞప్తి చేశారు



## సముద్రతీర ప్రాంతాలను పరిశీలించిన నగర మేయర్



**విశాఖపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా బీచ్ రోడ్ లోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, మూడవ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అప్పుఘర్ వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం తో పాటు పలుచోట్ల సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎదుర్కొనేందుకు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టేందుకు జీవీఎంసీ బృందాలను ఏర్పాటు చేసామని తెలిపారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో తగు చర్యలు చేపట్టేందుకు 27 జెసిబిలు, 56 టిప్పర్లు, 6 క్రేన్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు జీవీఎంసీ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు ఏదైనా విపత్తు సంభవిస్తే ఎటువంటి భయాందోళనలకు గురికా వద్దని, జీవీఎంసీ యంత్రాంగం 24 గంటలు పర్యటిస్తూ సహాయక చర్యలకు సిద్ధంగా ఉందన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ,అన్ని జోనల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని, అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, జీవీఎంసీ ఏర్పాటుచేసిన ఫోన్ నంబర్లకు గాని ఫోన్ చేయాలని నగర ప్రజలకు సూచించారు. నేడు ,రేపు బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు తమ బోట్లకు లంగర్లు వేసి సురక్షితంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు కింద, హోర్డింగులు వద్ద ఉండరాదని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బుడుమూరి నేతృత్వంలో మరమ్మత్తు పనులు



**ఆరిలోవ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో 9 వ వార్డు కొండవాలు ప్రాంతంలో దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను జీవీఎంసీ, డి ఈ శ్రీనివాస్ రావు, ఏ ఈ నరేష్, శా నిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజిరావు, లతో కలిసి పర్యటించారు. దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి హుటాహుటిన మరమ్మత్తు పనులను ప్రారంభించారు . విశాలాక్షి నగర్ వెట్నారీ కాలనీ లో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలగడం తొ అండర్ గ్రౌండ్ డ్రైన్ ఓపెన్ చేసి వెను వెంటనే సమస్యను పరిష్కరించారు. హనుమంతువాక లో కరెంట్ స్తంబాలు పడిపోయే పరిస్థితి ఉన్నందున కరెంట్ ఆఫీస్ సిబ్బందిని పిలిపించి తాత్కాలికంగా సమస్యను పూర్తి చేశారు. విజయదుర్గ కాలనీ లో ఒక పెద్ద పనస చెట్టు రెండు పోర్షన్ల రేకుల షెడ్ ఇంటి పై పడటం వలన రెండు ఇల్లులు బాగా డామేజ్ ఐనందున వెంటనే ట్రీ కట్టుర్లు లను పిలిపించి ఆ పెద్ద వృక్షన్ని కట్ చేయించడం జరిగింది. ఇలా హనుమంతువాక లో సంజయ్ గాంధీ కాలనీ గాలికి చెట్లు పడిపోయి. ట్రీ కటర్స్ తొ వాటిని తొలగించారు . వర్షాలు కారణంగా చాలా ప్రదేశాలలో రోడ్లు డామేజ్ కావడంతో వాటిని తుఫాన్ తగ్గుముఖం పట్టిన తరువాత వెంటనే పనులను ప్రారంభిస్తామని ప్రజలకు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ హామీ ఇచ్చారు . అనంతరం సంజయ్ గాంధీ కాలనీ లో సచివాలయం వద్ద ఆశ వర్కర్స్ తొ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.వర్షం కారణంగా ప్రజలు అనారోగ్యం కాకుండా ఉండేందుకు ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని రోగులు సచివాలయం వరకు రాలేకపోతె మిరే వెళ్లి వారికీ వైద్యం అందించాలని వారికీ ఉచితంగా మందులు కూడా పంపిణి చేయాలనీ ఆశ వర్కర్స్ కు ఏ ఎన్ ఎం లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు, ఒమ్మి రాజు, కందుల దుర్గ, జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, సచివాలయం, శానటరీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**0891- 2590100.. కలెక్టర్ ఆఫీసు**
**180042500009... జి వి ఎం సి టోల్ ఫ్రీ**
**9666909192... జి వి ఎం సి వాట్సాప్**

**విశాఖ సిటీ, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** మొంతా తుఫాన్ ప్రభావం మంగళవారం సాయింత్రం నుండి యెక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. టిడిపి కార్యకర్తలు రానాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా కాకినాడ తీరప్రాంతంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలనీ ప్రభుత్వం ఆదేశించింది. సిఎం యెప్పకి అప్పుడు అధికారులతో తుఫాన్ పై సమీక్ష జరుపుతున్నారు. ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం అత్యంత జాగర్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. మొంథా తుపాన్ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మోహరించి ఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో మొంథా కదిలింది. ప్రస్తుతానికి మచిలీపట్నంకి 230కి.మీ, కాకినాడకి 310కి.మీ విశాఖపట్నంకి 370కి.మీ,దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ వారం తీవ్రతుఫానుగా బలపడే అవకాశం ఉంది. మంగళవారం రాత్రికి మచిలీపట్నం–కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తూఫాన్ ప్రభావంతో రేపు కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90–110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి.శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు పడుతున్నాయి. 95 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు రికార్డు అవుతున్నాయి. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది.

### తుఫాన్ స్పెషల్ ఆఫీసర్ అజయ్ జైన్:

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఆఫీసులో మంగళవారం సాయింత్రం జరిగిన తుఫాన్ స్పెషల్ ఆఫీసర్ అజయ్ జైన్ మాట్లాడుతూ కాకినాడ కి 120 కి దూరం లో ఉందన్నారు. అర్దరాత్రి రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కోన సీమ, ఏలూరు,కాకినాడ, వెస్ట్ గోదావరి జిల్లాలు పై ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. 554 క్యాంప్ లు పెట్టీ 31వేల ప్రజలను సురక్షిత ప్రాంతాలకి తరలించారు. 16320 ప్రజలను కాకినాడ ప్రాంతంలో అత్యధికంగా ప్రజలను పునరావాస కేంద్రాలకు షిఫ్ట్ చేశామన్నారు. కోనసీమ 48సం మహిళ మరణం విచారం వ్యక్తం చేసారు. అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదు. పునరావాస కేంద్రాలు వద్ద నిత్యావసర సరుకులు, మందులు, జెనరేటర్ లు, పాలు అన్ని మౌలిక వసతులు అన్ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 18000 పోల్స్, 10వేల మంది సిబ్బంది వరకు రెడీగా ఉన్నారు. రానున్న 12గంటలు మనకి ముఖ్య మైనదని అందరు అలెర్ట్ గా ఉండాలని ఆయన కోరారు.

### జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..

విశాఖపట్నంలో గడిచిన 24 గంటల్లో 147 మీ మీ వర్ష పాతం నమోదు అయిందన్నారు. పడిన చెట్లను వెంటవెంటనే తొలగిస్తున్నామన్నారు. వరద నీటితో నిండిన కాలువల పూడికలు తీస్తున్నామన్నారు. కొండవాలు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. మల్కాపురం– మూడగడ దారిలో, సీత కొండ వద్ద కొండ చరియలు విరిగి పడినట్లు చెప్పారు. రెండు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడగా వెంటనే పునరుద్ధరించారు. మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్కు 6000 క్యూ సిక్కుల వరద నీరు చేరిందన్నారు. తాటిపూడి,గంభీరం రిజర్వాయర్లు బాగానే ఉంది. వివిధ గ్రామాల్లో చెరువులు పొంగి పొర్లు తున్నాయని అక్కడ వి ఆర్ ఓ లు మానిటరింగ్ చేస్తున్నట్లు వివరించారు.

# సిటీ ఆపరేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంద్ర ప్రసాద్ మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి సందర్శించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా తుఫాన్ కు సంబంధించి చేపడుతున్న జాగ్రత్తలు, చర్యలను కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీఉన్నతాధికారులందరూ విభాగాల వారీగా మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులపై, చేపట్టవలసిన చర్యలపై జోనల్ కమిషనర్లకు ఫీల్డ్ లో ఉన్న ఉద్యోగులుకు, సిబ్బందికి, సచివాలయ కార్యదర్శులకు సూచనలను అందిస్తూ వస్తున్న సమస్యలపై వారికి పరిష్కార మార్గాలను తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ కు కమిషనర్ వివరించారు. అర్ధరాత్రి ఏ సమయంలో అయినా విశాఖ నగరానికి తుఫాను ప్రభావితం ఉండవచ్చునని అధికారులందరూ నిశితంగా పరిశీలిస్తూ, జోనల్ కంట్రోల్ రూమ్ లను, సచివాలయాల లో ఉద్యోగులు ,అధికారులు, సచివాలయం కార్యదర్శులు సంసిద్ధంగా అప్రమత్తతో ఉండి ప్రజలకు అందించవలసిన సహాయ సహకారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , ఉన్నత అధికారులు నిరంతర పరిశీలన చర్యలు చేపట్టాలని కమిషనర్ కు కలెక్టర్ సూచించారు.

# నేడు ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం



**– దేశవ్యాప్తంగా రోజురోజుకు స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి – ఆహారపు అలవాట్లు, ధూమపానం మద్యపానం వంటి వ్యసనాలు, మానసిక ఒత్తిడి, కాలుష్య జీవనం వెరసి స్ట్రోక్ బాధితులుగా మారుతున్నారు – నేడు ప్రపంచ స్ట్రోక్ దినోత్సవ సందర్భంగా మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం**

**విశాఖపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** సాధారణంగా మెదడుకు రక్త ప్రసరణ ఒక్కసారిగా ఆగిపోవడం, తగ్గిపోవడం కారణంగా స్ట్రోక్ వస్తుంది. దీంతో మెదడులో కణాలు ఆక్సిజన్, పోషకాలు చనిపోతుంటాయి. అటువంటి సందర్భంలో వెను వెంటనే చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడవచ్చు. స్ట్రోక్ అనేది రెండు రకాలుగా ఉంటుంది. ఇస్కేమిక్ స్ట్రోక్ (సుమారు 80–85శాతం), ఇది రక్తనాళం ముసుకుపోవడం వల్ల వస్తుంది. ఇంకోటి హెమరాజిక్ స్ట్రోక్ (15–20శాతం), ఇది రక్తనాళం పగిలి స్రావం కావడం వల్ల జరుగుతుంది. రక్తపోటు, మధుమేహం, అధిక కొవ్వు, పొగ తాగడం, మద్యపానం, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం, హృదయ వ్యాధులు (అట్రియల్ ఫైబ్రిలేషన్ వంటి), నిద్రలో శ్వాస ఆగడం, దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి, దంత దోషాలు, గమ్ వ్యాధులు, గాలిలో కాలుష్యం, పండ్లు, కూరగాయలు తక్కువగా తినడం కారణంగా స్ట్రోక్ వస్తుందని వైద్యులు చెప్తున్నారు. స్ట్రోక్ లక్షణాలు అంటే ముఖం వంకరగా మారడం, చేతి బలహీనత, మాటలు స్పష్టంగా రాకపోవడం, ఒక్కసారిగా చూపు తగ్గిపోవడం లేదా నిలబడలేక పోవడం వంటి రూపంలో ఉంటాయి. వీటిని బీ ఫాస్ట్ అనే సూత్రం ద్వారా గుర్తించవచ్చు. ఇస్కేమిక్ స్ట్రోక్‌లో మొదటి 4 గంటల్లోపు థ్రాంబోలిసిస్ (ఆర్టీ పీఏ అనే ఔషధంతో రక్తం కరిగించే చికిత్స) ఇవ్వడం ద్వారా మెదడు నష్టం తగ్గించవచ్చు. కొన్ని సందర్భాల్లో మెకానికల్ థ్రాంబెక్టమీ అవసరమవుతుంది. స్ట్రోక్ నివారణ కోసం రక్తపోటు, షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంచడం, పొగ తాగకపోవడం, మద్యపానం తగ్గించడం, వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం, మంచి నిద్ర అలవాటు చేసుకోవడం, గాలి కాలుష్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవడం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినడం, దంత సంరక్షణ కారణంగా స్ట్రోక్ భారీన పడకుండా ఉండవచ్చునని వైద్యులు చెప్తున్నారు.

### స్ట్రోక్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
### –ఆంధ్రా వైద్య కళాశాల విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపీ

హృదయ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిఆంధ్రా వైద్య కళాశాల విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపీ తెలిపారు. వైద్యుల సలహా మేరకు మందులు తీసుకోవలసి ఉంటుంద ఆయన సూచించారు.స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందా లని తెలియజేశారు. కేజీహెచ్ లో సగటున నెలకు సుమారు 160 స్ట్రోక్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఆయా కేసుల్లో సుమారు 70శాతం పురుషులు, 30శాతం స్త్రీలు ఉంటుంటారని, మొత్తం స్ట్రోక్‌ల్లో సుమారు 17శాతం హీమరేజిక్ స్ట్రోక్‌లు కాగా, మిగతా 83శాతం ఇస్కేమిక్ స్ట్రోక్ కేసులు ఉంటాయని తెలియజేశారు.




## బ్రాండిక్స్ సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి

**: పీసీ దొరస్వామి**

**అచ్యుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రముఖ దుస్తుల తయారీ సంస్థ బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్, భారతీయ భాగస్వామి పి.సి దొరస్వామి అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా నారా లోకేష్ ను కలిశారు. ట్రంప్ అదనపు టారిఫ్ ల నేపథ్యంలో దేశవ్యాప్తంగా దుస్తుల తయారీ రంగం ఎదుర్కొంటోన్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ బ్రాండిక్స్ ఇండియా సంస్థను ఈ టారిఫ్‌లు తీవ్రంగా దెబ్బతీశాయని, ప్రభుత్వం తరఫున సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. సంస్థను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పరిస్థితిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించి ఉపశమన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చాను.




## పంచాయతీల్లో కార్మికులకు జీతాలు ఇవ్వడానికే డబ్బుల్లేవు

**- అలాంటిది డిపిఓ పేరు చెప్పి డిప్యూటీ ఎంపీడీవో 5000 వశీలు చేస్తున్నారని గోల చేస్తున్న సెక్రెటరీలు సర్పంచులు**

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండల డెవలప్మెంట్ డిప్యూటీ అధికారిగా నూతనంగా జాయిన్ అయ్యి బాబురావు నెల రోజులు కాకముందే వసీల్ రాజా అయ్యారు. మండల ఉన్నటువంటి పంచాయతీ సర్పంచులు సెక్రెటరీ ఆదోని వ్యక్తం చేస్తున్నారు. డిపిఓ పేరుతో ఒక్కో పంచాయతీలో ఐదు వేల రూపాయలు డిప్యూటీ ఎంపీడీవో వసీలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు వరకు సుమారుగా 12 పంచాయతీలు నుంచి 5000 వేలు నగలు వసూలు చేశారని పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి పంచాయతీలో డబ్బులు లేవని అలాంటి సమయంలో ఒక పంచాయతీలో ఐదు వేలు చొప్పున వసూల్ చేయడం దౌర్భాగ్యమని అంటున్నారు ఇకపైనైనా మిగిలిన పంచాయతీ నిండి వసూలు చేయకుండా సంబంధించిన పై అధికారులు ఎంక్వైరీ చేసి వసీలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచులు సెక్రటరీలు కోరుకుంటున్నారు.



## లోతట్టు ప్రాంతవాసులకు భోజనం ఏర్పాట్లు



**పాయకరావుపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను నేపథ్యంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పాయకరావుపేట పట్టణంలో లోతట్టు ప్రాంతమైన చాకలి పేటలో నివాసితులకు మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు,గొల్లపల్లి నాగు, పెదిరెడ్డి పండు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ సేవలు భేష్

- నీట మునిగిన కుంచంగి
- వెంకుపాలెం రహదారి పరిశీలన మార్టూరు
- మాకవరం రహదారిలో నేలకొరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతులు
- లోతట్టు ప్రాంతాలలో నిరంతర పర్యవేక్షణ



**అనకాపల్లి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను నేపథ్యంలో మండలంలోని లోతట్టు ప్రాంతాలను అనకాపల్లి రూరల్ పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాల కారణంగా శారదానదీ పరివాహక ప్రాంతాలను నిత్యం పరిశీలన చేస్తూ పోలీసులు పహరా కాస్తున్నారు. కుంచంగి - వెంకుపాలెం రహదారిపైకి మంగళవారం వెదుర్లగెడ్డ వర్షపు నీరు పొంగి ప్రవహించింది. ఈ సమాచారం తెలుసుకొని రూరల్ సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యాన ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో రహదారి ప్రయాణాలను నియంత్రించారు. వాహనదారులకు, పరిసర గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే మార్టూరు - మాకవరం రహదారిలో విద్యుత్ స్తంభం నేలకొరగడంతో హుటాహుటిన విద్యాశాఖ సిబ్బందికి సమాచారం అందించి యంత్రాల సహాయంతో విద్యుత్ స్తంభానికి మరమ్మతులు నిర్వహించి సమస్యను పరిష్కరించారు. కొప్పాక వద్ద జాతీయ రహదారిపై వరద నీరు ప్రవాహం కారణంగా ప్రమాదాల జరగకుండా పోలీస్ పహరా ఏర్పాటు చేశారు. తుఫాను ప్రమాద సమయంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ పోలీసులు చేసిన సహాయ సహకారాలను, సేవలను ప్రజలు ఈ సందర్భంగా కొనియాడారు.

## పంచదార లక్ష్మి తుఫాన్ ప్రభావం

**: సర్పంచ్ ఆధ్వర్యంలో సాయం**

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో గొర్ల



ధర్మవరం పంచాయతీ పరిధిలోని లంక ధర్మవరం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో పంచదార లక్ష్మి నివాస గృహం వర్షానికి దెబ్బతిన్నది. బాధితురాలను పంచాయతీ అధికారులు అంగన్వాడి స్కూల్‌లో తాత్కాలికంగా మార్చారు. సర్పంచ్ అశ్విని నూకరాజు ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నూనె, పప్పు, పంచదార, కాయగూరలు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు లంక ఆదినారాయణ, వార్డు మెంబర్ పప్పు గణేష్, పంచాయతీ సెక్రటరీ అరుణ మేడం, లంక సత్తిబాబు, నూకరాజు పాల్గొన్నారు.

## కటౌట్లు వెంటనే తొలగించాలి

**: సిపిఎం ఆర్ రాము**

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో భారీ కట్ అవుట్ లు పెట్టారు వీటిని వెంటనే తొలగించాలి ముంత్తా తుఫాన్ వలన బలమైన ఈదురు గాలులు భారీ వర్షాలు పడుతున్నాయి ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని అధికారులు అందరూ అనేక సూచనలు ఇస్తున్నారు కానీ అచ్చుతాపురం జంక్షన్ లో ఉన్న కటౌట్లు బలమైన గాలులకు ఎప్పుడు పడిపోతాయో అని ప్రజలు బిక్కిబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు ప్రమాదం జరిగిన తర్వాత జాగ్రత్తలు కన్నా ప్రమాదం జరగకముందే ఈ కటౌట్ లను తక్షణమే తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము కోరారు.



## తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా నీటిపారుదల శాఖ అధికారులు

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఒక ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టు (శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు తాండవ రిజర్వాయర్), మూడు మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు (శ్రీ వరద నారాయణ మూర్తి రైవాడ రిజర్వాయర్, శ్రీ తెన్నేటి విశ్వనాధం పెద్దేరు రిజర్వాయర్, శ్రీ వేచలపు పాలవెల్లి కోనం రిజర్వాయర్) మరియు 2,880 చిన్న నీటిపారుదల వనరులు (ట్యాంకులు, ఆనకట్టలు, గ్రోయిన్స్, చెక్ డ్యామ్‌లు) ఉన్నాయి. అనకాపల్లి జిల్లా గుండా ప్రవహించే మూడు ప్రధాన నదులు తాండవ, శారద మరియు వరాహా. • జల వనరుల ఇంజనీర్లు ఇతర లైన్ విభాగాలతో పాటు నది వరద ఒడ్డులు, కాలువలు మరియు ట్యాంకులు వంటి నీటిపారుదల వనరులపై గస్తీ తిరుగుతూ, ఏవైనా నష్టాలను గుర్తించడానికి మరియు ఏవైనా అవాంఛనీయ సంఘటనల నుండి నీటిపారుదల వనరులను రక్షించడానికి మరియు నష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. • తుఫాను మొంతా కారణంగా కురిసిన భారీ వర్షపాతం దృష్ట్యా ఆకస్మిక ఇన్‌ఫ్లోలను చేర్చడానికి అన్ని జలాశయాలకు తగినంత వరద పరిపుష్టిని నిర్వహిస్తున్నారు. • అనకాపల్లి జిల్లాలో హెచ్చరిక కేటగిరీలో ఉన్న ట్యాంకులను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ అనకాపల్లి బృందాలను ఏర్పాటు చేశారు మరియు జల వనరుల ఇంజనీర్ల బృందాలతో సమన్వయంతో పనిచేస్తున్నారు. • నది వరద ఒడ్డున, కాలువలు మరియు ప్రధాన ట్యాంకుల వెంట దుర్బల ప్రాంతాలను గ్తుంచారు. తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు మరియు ఇసుక సంచులను ఉపయోగించి తాత్కాలిక రక్షణ ఏర్పాట్లు చేశారు. • అనకాపల్లి జిల్లా కలెక్టర్ వెబెక్స్ ద్వారా అన్ని జల వనరుల ఇంజనీర్లతో పురోగతిని సమీక్షించారు మరియు అన్ని ఇంజనీర్లు అప్రమత్తంగా ఉండాలని మరియు ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. • అనకాపల్లి జిల్లాలో, వర్షాకాలంలో రెండు వరద నియంత్రణ గదులు ఏర్పాటు చేయబడ్డాయి, ఒకటి చోడవరంలోని డబ్ల్యూ ఎస్ ఎం డివిజన్ కార్యాలయంలో మరియు మరొకటి నర్సీపట్నంలోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో మరియు 24 గంటలూ పనిచేస్తాయి. • మంథా తుఫాను కారణంగా తలెత్తే ఏదైనా సంఘటనను ఎదుర్కోవడానికి జల వనరుల శాఖ సిద్ధంగా ఉంది.



## శారదా నది కాలువలను పరిశీలించిన

**: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**

**అచ్యుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం లో రాంబి ల్లి మండలం మెంథా తుఫాన్ కారణంగా నారాయణపురం కొత్తూరు శారద నదు.వద్ద ప్రధాన రహదారి జలమయం. పలు కాలవలు.నీరు,, ఆ ప్రాంతాలను సందర్శించిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కూటమి నాయకులు.



# ముంతా తుఫాన్ పై ప్రభుత్వ పంరగా ముందస్తు చర్యలు

**– చింతపల్లి సాగర్ తీరాన్ని ఎమ్మెల్యే ,ఎంపీ తో కలిసి పర్యటించిన మంత్రి కొండపల్లి**

**పూసపాటిరేగ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ముంతా తుఫానుపై ప్రభుత్వ ముందస్తు చర్యలు తీసుకుందని ఎం ఎస్ ఎం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింతపల్లి సాగర్ తీరాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చింతపల్లి సాగర్ తీరంలో ఉన్న మత్స్యకారులతో సముద్ర అలల తాకిడి పై ఆరా తీశారు.



అనంతరం చింతపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంతో పాటు, పునరావాస్ కేంద్రంలో ఉన్న నిత్యవసర వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు తాసిల్దార్ ఎన్వి రమణ ఇతర శాఖల అధికారులతో మత్స్కారప్రాంతాల్లో తీసుకున్న చర్యలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ముంత తుఫానుపై ఇప్పటికే ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో బుధ, గురువారాల్లో ఏ ఒక్కరు కూడా ఎల్ల నుంచి బయటకు రావద్దని అధికారుల ద్వారా అప్రమత్తం చేసినట్లు మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాలను ముందే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని తాసిల్దార్ రమణ కు మంత్రి కొండపల్లి సూచించారు. విద్యుత్తు, తాగునీరు వంటివి ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావం చాలా సీరియస్ గా ఉన్నందున ఉపద్రవానికి రహదారులపై చెట్లు కూలిన వెంటనే తొలగించే విధంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకార గ్రామాల్లో సముద్ర ఉప్పెన అధికంగా ఉన్నచో మత్స్యకారులను పునరావాస్ కేంద్రాలకు తరలించే విధంగా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, ఏఎంసి ఉపాధ్యక్షురాలు బాసి దుర్గ, తెదేపా నాయకులు చిన్నం నాయుడు, టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు విక్రం జగన్నాథం, ప్రసాద్ రావు, తమ్మి నాయుడు, తాసిల్దారి ఎన్ వి రమణ, ఎంపీడీవో రాధిక, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## వర్షం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సెక్రెటరీ శ్రీనివాసరావు

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో రామన్నపాలెం పంచాయతీలో వర్షం కారణంగా ఇళ్లల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న గ్రామస్తులను చూసి రావులపాలానికి చెందిన సెక్రెటరీ శ్రీనివాసరావు వెంటనే స్పందించి నీరును బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు దీంతో గ్రామస్తులు శ్రీనివాస్ రావును అభినందించారు



## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ మరియు గణపర్తి గ్రామాలలో శారద నది పరివాహక ప్రాంతాలు, మైనర్ శారద ప్రాంతాన్ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను, పశువులను ఎత్తయిన ప్రదేశాలకు తరలించాలని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పని లేకుండా దూర ప్రయాణాలు చేయరాదని, కూటమి ప్రభుత్వం విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి , ఎన్ డి ఎఫ్, రెవెన్యూ, పోలీస్,వైద్య, పంచాయతీ అధికారులను అప్రమత్తం చేశారని అన్నారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలు మరియు రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జ కాండ్రేగుల శంకర్, యూనిట్ ఇంచార్జ్, మాజీ సర్పంచ్ కర్రీ రామనాగేశ్వరరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్ మూర్తి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి ఎదురు రాము,బొడ్డెడ ప్రసాద్, పొన్నమల్ల కొండబాబు, కూండ్రపు వెంకు నాయుడు, కాండ్రేగుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ కు ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు

**రావికమతం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంధా తుఫాన్ కు ఎటువంటి నష్టం చోటు చేసుకోకుండా మండల యంత్రాంగం జాగ్రత్తలు తీసుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత, ఎండిఓ మహేష్, తాసిల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ భగవంతరావు కొత్తకోట ఎస్సై శ్రీనివాస్, రావికమతం ఎస్ఐ రఘువర్మ మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించారు.. చీమలపాడు పంచాయతీలో జీలుగులోవ, గిరిజనులును చీమలపాడు పునరావాస కేంద్రానికి తరలించారు. కన్నంపేట లో త్రాగునీటి సరఫరాను సమీక్షించారు, దొండపూడి లో రోడ్డుకి అడ్డంగా కూలిన చెట్టును తొలగించారు., టి. అర్జాపురం గ్రామంలో రేకులు షెడ్డుపై పడిన చెట్టును తొలగించారు. పిల్లవానిపాలెంలో రాకపోకలకు ఆటంకంగా ఉన్న రోడ్డుపై నిలిచిపోయిన నీరును దారి మళ్ళించారు. గొంప గ్రామంలో జీడిపిక్కలు ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న గడ్డపై ఉధృతంగా నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిషేధించారు. కళ్యాణపులోవ రిజర్వాయర్ నీటిమట్టాన్ని సమీక్షించారు. అన్ని గ్రామాల ప్రజలతోనూ సమావేశాలు నిర్వహించి తుఫాన్ కు ఎటువంటి నష్టం సంబంధించిన ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. విద్యుత్ త్రాగునీరు, చెట్లు కూలడం చెరువులు గట్లు తెగడం తదితర నష్టాలు ఎదురైన పక్షంలో సంబంధిత సమాచారాన్ని గ్రామస్థాయి అధికారులకు మనస్థాయి అధికారులకు తెలియజేయాలని కోరారు.



## తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంతాల్లో అధికారులు పర్యట

**పాయకరావుపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంధా తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంత గ్రామాలు, వరద ప్రభావిత తాండవ నది పరివాహక ప్రాంతాలు సత్యవరం, రాజవరం, కొత్తూరు తదితర గ్రామాల్లో నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, పాయకరావుపేట సి.ఐ అప్పన్న, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, టిడిపి నాయకులు పర్యటించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతవాసులు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.



## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**: పెంటకోట విజయ్**

**మునగపాక, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథ తుఫాన్ ప్రభావం వల్ల రాబోయే భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమంతంగా ఉండాలని మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు, మండలంలో ఉన్న అధికారులంతా, పోలీస్, రెవెన్యూ, వైద్య,మండల పరిషత్ అధికారులు, సచివాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అన్ని డిపార్ట్మెంట్లు అధికారులు, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు తుఫాన్ వల్ల సంభవించే విపత్కర పరిస్థితిలను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ద%శీ% గా ఉందని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ తెలిపారు, ఈ రెండు రోజులు ప్రజలవరు బయటికి రావద్దని, ఇంటి వద్ద ఉండేలాగా చూసుకోవాలని, కూటమి నాయకులు అధికారులకి కూడా సహకరించాలని అన్నారు,అన్ని మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్, పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మల్ల వరాహ నర్సింగ్ రావు, శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బీల స్రవంతి, కాండ్రేగుల శంకర్, సూరిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు



## కరెంట్ షాక్ తగిలి మహిళకు తీవ్ర గాయాలు

**– కేజీహెచ్ కు తరలింపు**

**నర్సీపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం, 28వవార్డు అయ్యన్నకాలనీలో సోమిరెడ్డి రామలక్ష్మి (రాము) భర్త తాతబ్బాయి అనే మహిళకు తీవ్ర కరెంటు షాక్ తగిలి తీవ్రగాయలకు గురైంది వెంటనే 108 అంబులెన్సు ద్వారా నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కు తరలించగా విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ ప్రమాదం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల జరిగింది. అని కాలనీవాసులు తెలిపారు. ఇళ్ల మధ్యలో నుంచి 11 కె.వి వైర్లు ఉండటంతో ఈ కాలనీలో ఎక్కువ ప్రమాదాలు జరుగుచున్నవి. గత నెలలో కూడా ఒక మహిళాకు కూడా కరెంటు షాక్ తగిలింది అప్పుడు ప్రజలు అందరూ కలిసి వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ గారి ద్వారా విద్యుత్ శాఖ ఏడీఈ గారికి పిర్యాదు చేయడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల ఈ రోజు ఈ ప్రమాదనికి కారణం అయింది అని వార్డు ప్రజలు తెలిపారు.



## పూడిమడక గ్రామాన్ని సందర్శించిన ఐఏఎస్ అధికారి వినయ్ చందు

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా' తుపాన్ పై క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేస్తున్న సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ వినయ్ చంద్ , డీఎస్పీ , అచ్యుతపురం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ వారితో పూడిమడక గ్రామ మాజీ సర్పంచ్ కూటమి నాయకులు మేరుగు బాపునాయుడు అధికారులు అందులో భాగంగా ఈరోజు పూడిమడక గ్రామం మత్స్యకారులను అప్రమత్తం చేశారు, తగు జాగ్రత్తలను తెలియజేశారు,అయితే మాజీ సర్పంచ్ బాపునాయుడు గారు అధికారులతో – తుఫాన్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని , అత్యవసర పరిస్థితుల్లో తుఫాను రక్షిత షెల్టర్ల దగ్గరకు ప్రజలను తరలించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని స్థానిక అధికల ను కోరారు.



# భారీ వర్షాలు నేపథ్యంలో పశువులను సురక్షితంగా ఉంచాలి

: ఏడి రామకృష్ణ కీర్తి

పరవాడ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ను దృష్టిలో పెట్టుకుని పశు సంవర్ధక శాఖ పరవాడ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి మంగళవారం మండలంలోని వాడచీపురుపల్లి పశువైద్య శాల పరిధిలో ఉన్న రావాడ పంచాయితీ రైతు సేవా కేంద్రం,రేఖవానిపాలెం, గొల్లగుంట గ్రామాలలో వాడచీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్ మరియు సిబ్బందితో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో పాడిరైతులు మొంథా తుఫాను బారినపడి నష్టపోకుండా తగిన సూచనలు,జాగ్రత్తలు వివరించారు.పాడిరైతులు, గొర్రెలు,మేకల పెంపకందారులు తమ పశు వులను ఆరు బయటకు ఈ తుఫాను కాలంలో వదలకూడదని,తమ ఇంటి వద్ద లేనియెడల పశువుల కొట్టాలలో కట్టి ఉంచాలని సూచించారు. కరెంటు స్తంభాలకు,బయట చెట్లకు పశువులను కట్టి ఉంచరాదని రైతులను ఉద్దేశించి చెప్పారు.డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ పరవాడ మండల పరిధిలో రెండు రాపిడ్ ఏక్షన్ టీంలను ఏర్పాటు చేసామని,ఈ సిబ్బంది అత్యవసర సేవలను అందిస్తారని తెలియజేసారు.ఈ పర్యటనలో మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, అత్యవసర మందులను రైతులకు అందజేసారు.గౌరవ పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మరియు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్



కృష్ణన్ ఆదేశాలమేరకు 50% సబ్సిడీపై పశువుల దాణా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలయిన వాడ చీపురుపల్లి,రావాడ, నాయుడుపాలెం రైతులకు అందజేస్తామని చెప్పారు.ఈ మొంథా తుఫాను కారణంగా ఏదైనా పశు వులు,గొర్రెలు,మేకలు ప్రమాద వశాత్తూ మరణిస్తే వెంటనే సమీప రైతు సేవా కేంద్రంలో లేదా పశువైద్య సిబ్బందికి సమాచారం అందించినచో ప్రభుత్వం తగు పరిహారం అందించడానికి వీలు కలుగుతుందని డా.రామకృష్ణ కీర్తి మరియు సురేష్ కుమార్ తెలియజేసారు.ఈ తుఫాను హెచ్చరికల పర్యటనలో పశువైద్య సహాయకులు నూకరత్నం,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెంతా తుపాను బీభత్సం దృష్ట్యా స్పెషల్ ఆఫీసర్

– జిల్లా అదనపు ప్రాజెక్ట్ ఆఫీసర్ సమగ్ర శిక్ష పాడేరు

– డాక్టర్ స్వామి నాయుడు పర్యటన

అనంతగిరి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: ఈ పర్యటనలో భాగంగా అనంతగిరి మండలంలో తహసిల్దార్ ఆఫీస్ లో రెవిన్యూ అధికారులతో సమావేశమై తదుపరి వివిధ గ్రామాల్లో తుఫాను వల్ల జరుగుతున్నటువంటి నష్టాన్ని పరిశీలించడానికి వాటిని అధికారులకు నివేదించడానికి పర్యటన చేసారు. పర్యటనలో తుఫాను ప్రభావిత ప్రాంతమైన మరియు కొండచరియలు విరిగిపడటానికి అవకాశమున్నా కోనాపురం పంచాయితీ వంట్ల మామిడి గ్రామంలో చేరుకొని.. గ్రామస్తులతో మాట్లాడి.. వారికి పునరావాస కేంద్రం బొర్రా ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. సమీప గ్రామమైన చప్పాడి బొర్రా గేటు వలస గ్రామాలను సందర్శించి మట్టి గోడలతో నిర్మితమైనటువంటి ఇళ్లను పరిశీలించి అవసరమైతే వారినికూడా పునరావాస కేంద్రాలకి వెళ్లాలని సూచించారు. గత సంవత్సరం జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని బీంపోలు పంచాయతీ లువ్వా గడ్డ ఉధృతిని పరిశీలించారు. సమీప గ్రామ



ప్రజలకు తగు సలహా సూచనలు చేశారు.గ్రామాలు రాక పోకలు కొనసాగించకూడదని కంచెను ఏర్పాటు చేసారు.. తిరుగు ప్రయాణంలో అనంతగిరి మండల కేంద్ర సమీపంలో ఉన్న మర్రిగుడ గెడ్డను పరిశీలించి గ్రామప్రజలకు తగు సలహా సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీసీతో పాటు మండల విద్యాశాఖధికాధికారి -1 కిల్లో బాలాజీ, విద్యాశాఖది కారి - 2 బి బి నాగేశ్వరావు, ఏ టి డబ్ల్యూ కూడ వెంకటరమణ, రెవెన్యూ అధికారులు, విద్యాశాఖ కార్యాలయసిబ్బంది సూరల అచ్చిబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉధృత కాజ్వే గుండా గర్భిణి తరలింపు

– సాహసం చేసిన 108,104 వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ప్రభావంతో గెడ్డ ఉధృతితో ఇంటి నుంచి బయటికి రాలేని పరిస్థితి. పురిటి నొప్పులతో విలవిలాడుతున్నా గర్భిణికి ఇంటి వద్దే సఫర్యాలు చేయలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న గిరిజన కుటుంబానికి వైద్య సిబ్బంది సాహసం చేసి ఆసుపత్రికి తరలించిన సంఘటన అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోతంగి పంచాయతీ శీలంగొంది గ్రామానికి చెందిన గొల్లోరి అనిత అనే గర్భిణికి మంగళవారం సాయంత్రం పురిటి నొప్పు లు వచ్చాయి. బాధిత కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వైద్య సిబ్బందితో కితలంగి కాజ్వేకు చేరుకున్నారు. కాజ్వే ఉధృతితో బాధితురాలి గ్రామానికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. గర్భిణికి ఆసుపత్రికి తరలించేందుకు అతికష్టం మీద 108, 104 వైద్య సిబ్బంది సాయంతో ఆ గ్రామానికి చేరుకుని గర్భిణికి కాజ్వేకు తీసుకొచ్చారు. కాజ్వే ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అవతలి వడ్డుకు చేరుకునేందుకు సూర్యోదయం కావడం, చీకటి అలుముకోవడంతో అతికష్టం మీద అవతలి వడ్డుకు చేర్చి 108 అంబులెన్సో గర్భిణికి వైద్య పరీక్షలు నిర్వహించి డుంబ్రిగుడ పీహెచ్సీకు తరలించారు.108 మరియు 104 పైలెట్లు ఎం జగదీష్, నీలం శెట్టి సురేష్, ఈఎంటీ నాయుడు, డీఎంవో, రాకేష్ వర్ధన్, ఏఎన్ఎంలు సునీలారాణి, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# రాళ్లగొంది గ్రామానికి కనీస వసతులు కల్పించాలి

– గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు మాధవరావు

పెదబయలు, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మండలంలోని మారుమూల బొంగరం పంచాయతీ రాలగొంది గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షుడు బూడిద మాధవరావు డిమాండ్ చేశారు. జిల్లామంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాళ్లగుంది గ్రామానికి మంచినీరు, సీసీరోడ్డు, పాఠశాల అంగన్వాడీ కేంద్రం సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాళ్ల గుంది గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలు సుక్రమంగా అందలేదని గ్రామస్తులు జి ఎస్ యు ఆధ్వర్యంలో గ్రామంలోనిరసన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా మాకు కనీసం మంచినీరు లేకపోవడంతో కలుషితమైనటువంటి నీరు తాగడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని అలాగే జ్వరాలకు బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. ఇదేకాకుండా అంగన్వాడీ కేంద్రం గ్రామంలో సుమారు 30మంది పిల్లలు ఉంటారు కనీసం పాఠశాల లేకపోవడంతో పిల్లలు చదువుకు దూరమవుతున్నారు అన్ని పాఠశాల ను ఏర్పాటు చేయాలని.. డిమాండ్ చేసారు లేదు అనుకుంటే దీన్ని తీవ్ర స్థాయి లో ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం జి ఎస్ యు నాయకులు బూడిదే మాధవరావు, చంటి, నాగు, మూర్తి, రాము, గ్రామస్తులు బి. బెసన్న, బొడ్డన్న, నాగేశ్వరావు, కొండబాబు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# పూరీళ్ళు లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు



రావికమతం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మండలంలో వివిధ గ్రామాల్లో పూరీళ్ల లలో నివసిస్తున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. మొంథ తుపాన్ మంగళవారం రాత్రికి తీరం దాటనున్నదని ఈ సమయంలో ప్రచండ వేగంతో ఈదురు గాలులు వీస్తాయిని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సమాచారం అందించన్నారు. ఈ మేరకు పూరీళ్ల లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ దృష్ట్యా మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న 217 పూరీళ్లు 281 రేకులు షెడ్ల పై కప్పులు ఎగిరిపోయే ప్రమాదం ఉందని గుర్తించమన్నారు. ఈ దృష్ట్యా ఈ ఇళ్ల లలో నివసిస్తున్న వారిని ఆయా గ్రామాల పాఠశాలలకు తరలి వెళ్లాలని కోరమన్నారు. దీనికి ఇష్టపడని వారు సమీప బంధువులు ఇంటికైనా వెళ్లాలని కోరమన్నారు. మండలంలో ఏర్పాటుచేసిన చినపాచిల, రావికమతం కొత్తకోట మేడివాడ చీమలపాడు పునరావాస కేంద్రాల కైనా తరలి వెళ్లాలని సూచించమన్నారు. వీరికి అవసరమైన త్రాగునీరు భోజన సౌకర్యాలు కల్పిస్తామని వివరించారు.

## ఎటువంటి ఆపద ఎదురైనా సమాచారం తెలపండి

: మండల ప్రత్యేక అధికారి సుజాత

రావికమతం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మొంథ తుఫాన్ మంగళవారం రాత్రి తీరం దాటుతున్నదని మండల ప్రత్యేక అధికారి సుజాత తెలిపారు. డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తో కలిసి ఆమె గుడివాడ గొంప గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటే సమయంలో వీచే ప్రచండగాలులకు విద్యుత్ స్తంభాలు చెట్లు కూలే అవకాశం ఉందన్నారు. పూరిళ్ళు పై కప్పులు ఎగిరిపోయే ప్రమాదం ఉందన్నారు. తీరం దాటిన తర్వాత కురిసే భారీ వర్షాలకు చెరువులు, వాగులు వంకలు గట్టు కోతకు గురి కావచ్చు అన్నారు . ఇటువంటి ప్రమాదాలు ఎదురైన పక్షంలో తమకు తెలియజేయాలని కోరారు. అంతకుముందు పిల్లవాని పాలెం వద్ద రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీరును దారి మళ్ళించారు. గొంప జీడిపిక్కల ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.



# కూలిన కల్వర్ట్ రక్షణ గోడ

– తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కూటమి నాయకులు అధికారులు

అచ్యుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో కొండకర్ల– ఎర్రవరం మధ్యలో ఉన్న కల్వర్టు రక్షణ గోడ కూలింది.కూటమి నాయకులు అక్కడికి చేరుకొని అటుగా వస్తున్న మునగపాక ఎమ్మార్వో కి పరిస్థితిని వివరించారు.. దీంతో ఆయన ఆర్అండ్ బి అధికారులకు ఫోన్లో తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న వరి పొలాలను, శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను పరిశీలించి సురక్షిత ప్రాంతాలకు కూటమి నాయకులు తరలించారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు అగ్గాల హనుమంతరావు, అగ్గాల భాస్కరరావు, గూడేల కనకరావు, కొల్లాటి బాబురావు, గంగిరెడ్డి ఏసురాజు, గౌరీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రతిపాదకన కరెంటు పునరుద్ధరణ

**మునగపాక, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాను, వర్షాలకు, ఈదురు గాలులకు, కరెంటుకు అంతరాయం కలిగినప్పుడు లైన్ మాన్ లకు, హెల్పర్లకు, కంటిమీద కునుకు లేకుండా తెల్లవారులు జాగర్లు ఉండే పరిస్థితి ఏర్పడుతుంది, అర్ధరాత్రి కరెంటు పోయినప్పుడు వర్షంలో తడుస్తూ, ఎక్కడ జంపర్ కట్ అయిందో, పరిశీలించి, తెగిపోయిన వైర్లను సరిచేస్తూ విద్యుత్ హెల్పర్ లు, కరెంటు వచ్చేటట్లు చర్యలు తీసుకుంటున్నారు, హుదుద్, భారీ వర్షాలు గాలులతో రిస్కు తో కూడినవంటి పనిని కరెంటు లైన్ మెన్ లు చేయడం అభినందించవలసిన విషయమని ప్రజలు అంటున్నారు, ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ, డిపిఓ నిరీక్షణ, ఏ ఈ ఎస్ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్ రవి, మణికంఠ, అధికారుల సహకారంతో మేము ప్రాణాలకు తగించి ఈ విద్యుత్ పనులు చేపడుతున్నామని, అన్నారు ఈ ప్రభుత్వం మాకు సరైన రైన్ కోట్లు, హెల్మెట్లు, గ్లౌజులు, మాకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్, మా శ్రమను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## తాండవ నదిని పరిశీలించిన

**- మొంథ తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ రాజేష్ బాబు**

**- బాధితులకు 150 దుప్పట్లు పంపిణీ**

**- జనరేటర్ ఏర్పాటుకు ఆదేశాలు**



**నర్సీపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నాతవరం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు, యువ నాయకులు మరియు కౌన్సిలర్ రాజేష్ బాబు 'మొంథ' తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. తొలుత తాండవ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం, ఆయన నాతవరం మండలం మాధవ నగరం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ప్రజలతో రాజేష్ బాబు స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు మరియు ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, చలి తీవ్రత కారణంగా ఇబ్బంది పడుతున్నామని, దుప్పట్లు కావాలని బాధితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన రాజేష్ బాబు, తన సొంత నిధులతో 150 దుప్పట్లను తెప్పించి బాధితులకు పంపిణీ చేశారు. అదేవిధంగా, పునరావాస కేంద్రంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని, తక్షణమే జనరేటర్ ఏర్పాటు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భనలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న సూర్య చంద్ర, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలం లో వైసీపీ కోటి సంతకాలు సేకరణ లో మాజీ ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం చీడిగుమ్మల లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ కు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ మరియు పార్టీ నాయుకులు పాల్గొన్నారు. చీడిగుమ్మల గ్రామంలో



నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ను కూటమి ప్రభుత్వం అన్యాయం గా ప్రజలకు నష్టం కలిగించే విధంగా స్వార్థంతో ప్రైవేటికరణ చేస్తుంది అని ప్రైవేట్ పరం చేయుడం వల్ల జరిగే నష్టాలు ప్రజలకు వివరించి గవర్నర్ కు పంపించే లేఖ పై సంతకాలును మాజీ ఎమ్మెల్యే గణేష్ ప్రజల వద్ద నుండి సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు మండల పార్టీ నాయకులు జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు జిల్లా కార్గవర్గ సభ్యులు మండల అనుబంధ విభాగ అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు అభిమానులు పాల్గొన్నారులి.

## నర్సీపట్నంలో ఘనంగా యువనాయకుడు చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు

**- తుఫాన్ వర్షంలోనూ తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, నాయకులు**

**నర్సీపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, యువనాయకుడు, మునిసిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు మంగళవారం నర్సీపట్నంలో అభిమానులు మధ్య అత్యంత వైభవంగా జరిగాయి.



'మొంథా' తుఫాన్ ప్రభావంతో ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ, దానిని సైతం లెక్కచేయకుండా అభిమానులు, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఉదయం నుండే బారులు తీరారు. నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు. రాజేష్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్‌లు కట్ చేయించి, మిఠాయిలు పంచిపెట్టి తమ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల తాకిడితో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వర్షం కారణంగా గ్రామంలో ఉన్న పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**: కర్రీ శివ శంకర్ గణేష్**

**అచ్చుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** సోమలింగపాలెం గ్రామంలో వరద ముంపు సందర్భంగా భారీ వర్షాలు కారణంగా ఏ పనికి వీరు లేకుండా కురుస్తున్న వర్షాలు పడడం వలన అదే గ్రామానికి చెందిన కర్రీ శివ శంకర్ గణేష్ ఎస్సీ కాలనీ కుమ్మరి వీధి చాకలి



వీధి మంగళ వీధి లలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. శివును గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావం వలన కూలిన వృక్షాలను తొలగించిన

**- కొయ్యూరు సీఐ ఎస్ఐ లు**



**కొయ్యూరు, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావం వలన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కొయ్యూరు సీ.ఐ. శ్రీనివాసరావు, ఎస్.ఐ. కిషోర్ వర్మ తమ సిబ్బందితో కలిసి కొయ్యూరు పరిసర ప్రాంతాలలోనే కాకుండా, చింతాలమ్మ ఘాట్ రోడ్డు, డౌనూరు చింతపల్లి ప్రధాన రహదారిలోనూ మంగళవారం గస్తీ నిర్వహించారు. ఘాట్ రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు. అలాగే డౌనూరు చింతపల్లి ప్రధాన రహదారి మధ్యలో కూలిన భారీ వృక్షాన్ని తమ సిబ్బంది సహాయంతో తొలగించి ప్రయాణికులకు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు. అనంతరం రాజేంద్రపాలెం గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. తుఫాన్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. అనంతరం ఆటో యూనియన్, మరియు జీపు యూనియన్ డ్రైవర్లను తుఫాన్ తీవ్ర రూపం దాల్చినందున దయచేసి సర్వీస్ కోసం రోడ్లపైకి వెళ్లకుండా తుఫాన్ తీవ్రత తగ్గే వరకు ఇంట్లోనే ఉండాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు కోరారు. అలాగే తుఫాన్ వల్ల ఎక్కడైనా చెట్లు కూలిన ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే తమను 9440904241గల ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కొయ్యూరు సీఐ ,ఎస్ఐలు కోరారు.

## తీవ్ర తుపాను సమయంలో ప్రభుత్వ సూచనలు పాటించండి

**: జిల్లా ప్రజలకు బైరా ఫౌండేషన్ పిలుపు**

**అనకాపల్లి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తీవ్ర తుఫాను నేపథ్యంలో అనకాపల్లి ప్రజలు ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బైరా దిలీప్ చక్రవర్తి ప్రజలను అభ్యర్థించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే నిరుపేద ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని, మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లొద్దని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యంగా



ఉండాలని అన్నారు. శారదానదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఆపద సమయంలో ప్రభుత్వం అందించే సహాయక నెంబర్లకు ఫోన్లు చేయాలన్నారు. మీకు తగిన సేవలందించేందుకు బైరా ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**



**వి మాడుగుల, మేజర్‌న్యూస్:** మాడుగుల లో పంచాయతీ అతిథి గృహంలో మంగళవారం మొంథా తుఫాన్ పై అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ రాత్రికి కాకినాడ మచిలీపట్నం ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉందని దీని కారణంగా భయంకరమైన గాలులు వేస్తాయ ని దీనికి సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు వరద బాధితులను సురక్షితమైన ప్రాంతాలకు చేర్చాలని అన్నారు రిజర్వాయర్ లు ప్రమాదకరం గా ఉన్నాయని ఎప్పటికప్పుడు నీటిని విడుదల చేస్తున్నామని అలాగే రిజర్వాయర్ కింద ఉన్న కాలువలు గండి పడే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధంగా ఉంచుకోవాలని దీనికి సంబంధించిన మండల ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు అన్ని శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు మాడుగుల టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తీరం దాటిన తుఫాన్

**- రానున్న రెండురోజులలో భారీవర్షాలు**

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 28, మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ తీరందాటడం జరిగిందని, రానున్న రెండురోజులు జిల్లాలో ఈదురులులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశమున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా కమాండు కంట్రోల్ రూం నుండి జిల్లాలో తుఫాను పరిస్థితిని, సమీక్షిస్తూ జిల్లాలో జిల్లాలో వ్యవసాయ, రోడ్లు, సాగునీటివనరులు, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించి నష్టం వివరాలను వెంటనే సేకరించి అందించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను తదనంతరం చేపట్టవలసిన చర్యలు వెంటనే చేపట్టాలని, రోడ్లు పాడయితే వెంటనే బాగుచేయాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్దరించాలని, జలాశయాలు, కాలువలు వద్ద ఎక్కడైనా గట్లు బలహీనపడితే వెంటనే సిద్దంగా ఉంచుకున్న ఇసుకబస్తాలతో పూడ్చాలని, మంచినీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు. సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి విజయకుమార్, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ లు, కంట్రోల్ రూం లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు

**: రాముడు ఎంపిక**



**పెదబయలు, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గలజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, లో 10వ తరగతి చదువుచున్న పాంగి. రాముడు అనే విద్యార్థి అండర్ 17 రాష్ట్రస్థాయివాలీబాల్ పోటీలకు సెలెక్ట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి చిన్నయ్య తెలపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో రాముడు అనే విద్యార్థి ఆట తీరు కనబరిచినందున జిల్లా స్థాయి అధికారులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు త్వరలో రాజమండ్రి సమీపంలో ఉన్న కొవ్వూరు మండలంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు వాడబోతున్నారని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది ప్రోత్సవం హాస్టల్ హెల్పర్ ఆఫీసర్ జె జగత్ రాయ్ ఆర్థిక సహాయ సహకారంతో రాముడు విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఆడబోతుండడం తమ అందరికీ చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు రాముడు కనబరిచిన ఆట తీరు వలన తమ పాఠశాలకు గుర్తింపు లభించడం చాలా సంతోష అన్నారు.

## విపత్కర పరిస్థితి.. అప్రమత్తంగా ఉండండి..

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విజ్ఞప్తి**

**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ తుఫాన్ తీవ్రత దృశ్య సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. పోలాకి మండలం తీర ప్రాంత వాసులు మొంథా తుఫాన్ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ ప్రభావము ఎక్కువగా ఉందని, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు వీధుల గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సముద్రంలో రాకాసి అలలు ఎగిసిపడే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని, ప్రజలకు సహాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు, విపత్కర సమయంలో ప్రజలందరూ తమ వంతు సహాయం అందించాలని, ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాల్లో తప్ప ఇల్లు విడిచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని, తుఫాన్ తీవ్రత దృశ్య అధికారులకు సహకరించాలని, ఆదేశాలను సలహాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షపు నీరుతో మోసయ్యపేట పంచాయతీలో నీటి మునిగిన వీధులు

**– నీళ్లు మునిగిన వీధులు నీళ్లు వెళ్లేలా పనులు చేస్తున్న కార్మికులు**



**అచ్యుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో మోసయ్యపేట పంచాయితీలో డ్రైనేజ్ కాలువలు లేకపోవడం కారణంగా గ్రామంలో నీరు నిల్వ ఉండిపోయింది వెంటనే పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు గ్రామ ఉపసర్పంచ్ పుర్రె శ్రీనివాసరావు వెంటనే స్పందించి జెసిపి సహాయంతో కాలువ తీసి నీరును బయటికి పంపించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**: శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా గార మండలం బందరు వాని పేట సముద్ర ప్రాంతాన్ని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, పరిశీలించారు. మొంథా తుఫాను సాయంత్రం తీరం దాటి అవకాశం ఉండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అటు అధికారులు, ఇటు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రజలు మాత్రం తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలించి తన సూచనలు ఇచ్చారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉందని ప్రజలకు తుఫాన్ ప్రభావాన్ని సమాచారం అందిస్తుందని ప్రజలు అధికారులకు సహకరించాలని తప్పని పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటే సహకరించాలని తెలిపారు. జిల్లాపై ప్రభావం ఉండడంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వీధుల గాలలో వేస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో ప్రజలెవరు అత్యవసర పరిస్థితి అయితేనే బయటికి రావాలని లేకుంటే ఇంటి వద్ద ఉండాలని తెలిపారు. చెట్లల కిందగాని పాత భవనాల్లో కానీ ఎవరు ఉండవద్దని సురక్షిత ప్రాంతాలకు, తరలించేందుకు వాహనాలను సిద్ధం చేశామని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధమయ్యాయని అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు కూడా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలెవరు భయపడద్దని పూర్తిస్థా యి సహాయ సహకారాలు అందుతాయనీ తుఫాన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు, ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులు వున్నారు.

## మోసయ్యపేట పంచాయతీ ఆఫీసులో వర్షపు నీరు

**అచ్యుతాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో మండలములో మోసయ్యపేట పంచాయతీలో ఉన్నటువంటి పంచాయతీ ఆఫీసులోకి వర్షపు నీరు వెళ్లి ఆఫీసు చెరువుల మారింది ఇప్పటికైనా మోసయ్యపేట పంచాయతీ ఆఫీసును నూతనంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు

## జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు మోడల్ కళాశాల విద్యార్థి



**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల విద్యార్థి కె. చందు జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో అసోసియేషన్ మీట్లో పాల్గొన్న చందు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. కె. చందు ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ చదువుతున్నారు. బుధవారం నుండి బెంగళూరులో జరిగిన జాతీయస్థాయి పోటీలకు చందు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, విద్యా కమిటీ చైర్మన్ దండుపాటి ఎర్రయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎం. నీలం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## పోలాకి మండలంలో డి ఎం హెచ్ ఓ పర్యటన

**నరసన్నపేట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం రాజారాంపురం గ్రామంలో డి ఎం హెచ్ ఓ, కే అనిత మంగళవారం పర్యటించారు. జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని గర్భిణీలకు వైద్య సదుపాయాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతాలను సందర్శిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు సమీపంలోని వైద్యశాలలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవద్దని విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావం చేత త్రాగే నీరు కలుషితం అవుతుందని, రోగాలు వ్యాప్తి చెందే అవకాశం అధికంగా ఉందని, ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ప్రజా అవసరాలను, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య సిబ్బంది సూచనలను ప్రజలందరూ పాటించాలని, అత్యవసర సమయాలలో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సిబ్బంది అన్ని గ్రామాలలోనూ అందుబాటులో ఉంటారని, అత్యవసర సహాయాన్ని అందిస్తారని అన్నారు. ప్రజలందరూ సురక్షితంగా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

# తలసేమియా బాధితులను ఆదుకుందాం

శ్రీకాకుళం అక్టోబర్ 28 మేజర్ న్యూస్ : తలసేమియాతో బాధపడుతున్న వారికి ఆదుకునేందుకు మానవతా హృదయంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (బిహెచ్ఆర్సి) నేషనల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రభ పిలుపునిచ్చారు. బిహెచ్ఆర్సి, జ్యోత్స్న క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభ మాట్లాడుతూ తలసేమియాతో బాధపడుతున్న వారికి నిత్యం రక్తమార్పిడి అవసరం అవుతుందని, బోన్‌మేరో ఇవ్వడం ద్వారానే మనిషి ప్రాణాలు రక్షించవచ్చునన్నారు. నూతన పద్ధతుల్లో బోన్‌మేరోను రక్తం ద్వారా సేకరించే అవకాశం ఉంటుందన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకొనేందుకు స్వాబ్ టెస్ట్‌ల ద్వారా ఉపయోగపడే బోన్‌మేరోను తెలుసుకోవచ్చునన్నారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి. విక్టర్‌పాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మనిషి అనారోగ్యానికి గురవుతారనే అపవాదులను ఎవరూ నమ్మవద్దని, తమ కుటుంబ సభ్యులు ఏడాదికి రెండుసార్లు పిల్లల జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం చేస్తూనే ఉన్నామన్నారు. బిహెచ్ఆర్సి ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ బిహెచ్ఆర్సి ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు పోటీతత్వంతో రాణించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. బిహెచ్ఆర్సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పి. మణిశర్మ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై



శ్రద్ధ వహించాలని, బ్రెస్ట్‌క్యాన్సర్‌లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బిహెచ్ఆర్సి మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సౌజన్య పట్నాయక్ మాట్లాడుతూ తలసేమియా రక్త సంబంధమైన వ్యాధి అని, బోన్‌మేరో ఇవ్వడం ద్వారా మనిషి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ కోసం తాము జీవించడంతో పాటు సమాజం కోసం కూడా పనిచేయాలన్నారు. సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందించి ఆంధ్రాయూనివర్సిటీ నుంచి పురస్కారం అందుకున్న మణిశర్మను కళాశాల అధ్యాపక బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది యమున, ఆర్‌డిఎల్‌పి క్రిస్టియానా, రమ్య, ఉష, మధుప్రియ, కీర్తి, రాజేశ్వరి, లలిత, కుమారి, అమిత, భార్గవి, శివప్రభ, బేబిరాణి, ప్రమీలతో పాటు పాలిటెక్నిక్ ఫార్మసీ విద్యార్థినులు పాల్గొన్నారు.

# చూసి వెళ్లడం కాదు.. ఆర్థిక భరోసా కల్పించాలి

**- మత్స్యకారులపై కూటమినేతల కపటప్రేమ**

**- వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ**



**భోగాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** తుఫాను దాటికి అతలాకుతలమవుతున్న తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులను పరామర్శించేందుకు వచ్చే కూటమినేతలు కపట ప్రేమ ప్రదర్శించోద్దని, వారికి అవసరమైన ఆర్థిక భరోసా కల్పిస్తే ప్రయోజనం ఉంటుందని భోగాపురం వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పర్యటనలు ముఖ్యం కాదని మత్స్యకారులకు అవసరమైన వసతులతో పాటు, ఈ ఏడాది అర్హులైన మత్స్యకారులకు ఇవ్వని మత్స్యకార భరోసాను అందించాలన్నారు. తుఫాను సమయంలో వేటకెళ్లొద్దని చెబుతున్న యంత్రాంగం వారికి అవసరమైన మృతిని కల్పించాలని కోరారు. భోగాపురం మండలం ముక్కాం తీరప్రాంత గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు ఆదేశాలు మేరకు స్థానిక నాయకులతో కలిసి గ్రామాలలో పర్యటించమన్నారు. తుఫాను ప్రభావం వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తున్నప్పటికీ అధికారి యంత్రాంగం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి వాసుపల్లి రెయ్యిడు, ఎంపీటీసీ పట్న తాతీయులు, వైసీపీ మండల కార్యదర్శి కొల్లి రామూర్తి, వైసీపీ కార్య నిర్వాహక సభ్యుడు నక్క అప్పలనరసయ్య , తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

**- ముక్కాం తీర ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే నాగ మాధవి**



**భోగాపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మూడు రోజులపాటు తుఫాన్ ప్రభావం తీర ప్రాంతమంతా ఉంటుందని ఈ నేపథ్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భోగాపురం మండలంలోని పలు తీర ప్రాంత గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులను అప్రమత్తం చేస్తూ తుఫాను ప్రభావానికి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తీసుకెళ్లేందుకు వాహనాలను అందుబాటులో ఉంచాలని, పునరావస్ కేంద్రాల్లో పూర్తిస్థాయి వస్తువులు కల్పించేలా చొరవ తీసుకోవాలని తాసిల్దార్ రమణమ్మ, ఎంపీడీవో స్వరూపరాణిని ఆదేశించారు. మండలంలో ఎక్కడైనా పంట నష్టం వాటిలితే వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు తక్షణమే ఆయా ప్రాంతాలను విజిట్ చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కాం ప్రాంత నాయకులతో పాటు, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## వేగావతి నది ఉధృతి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బాడంగి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** వేగావతి నది నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ తహాశీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో ఎస్ రామకృష్ణ,ఎస్ఐ జె.తారకేశ్వరరావు సూచించారు. మంగళవారం మండలంలోని గొల్లాది గ్రామం వద్ద నది ప్రవాహాన్ని వారు పరిశీలించారు. తరువాత గ్రామస్థులతో మాట్లాడుతూ తహాశీల్దార్, ఎస్ఐలు ప్రజలు నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని, చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి పంపకూడదని, పశువులను కూడా మేత కోసం బయటకు తీసుకురాకూడదని హెచ్చరించారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కార్యాలయం సచివాలయం రెవెన్యూ, పోలీస్, గ్రామ సిబ్బంది ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణం గా భారీ వర్షాలు ప్రజలు ప్రయాణికులు అప్రమత్తం గా ఉండాలి



లక్క వరపు కోట అక్టోబర్ 28 మేజర్ న్యూస్) మండలంలో మెం థా తుఫాను కారణంగా కురిసిన వర్షాలు కారణం గా మండలం లో గల చెరువుల్లో ఎక్కువ నీరు చేరింది అని కాలువలు గెడ్డలలో నీరు ఎక్కువ వేగం తో ప్రవహిస్తుంది అని ప్రజలు రైతులు పొలాలకు వెళ్లే తప్పుడు కాలువలు చెరువులు గెడ్డలను దాటేటప్పుడుఅప్రమత్తం గా ఉండాలి ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సూచించారు అని అలాగే రోడ్ల పై నీరు నిలువ వున్నా చోట గోతులు వుండే ప్రమాదం ఉందని ప్రయాణికులు సురక్షితంగా చూసుకుంటూ ప్రయాణం చేయాలి అని సూచించారు మంగళవారం అయన సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు తో కలిసి లోతట్టు ప్రాంతం లో గల ప్రజలు వున్నా గ్రామాలను సందర్శించి సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్ళాలి అని సూచించారు అలాగే విశాఖ అరకు ప్రధాన రహదారి పై రంగారాయపురం వద్ద గల చెరువు వద్ద రోడ్డు కోతకు గురి అయ్యే చోట సిబ్బంది తో కలిసి ప్రమాద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు అత్యవసరం అయితే తప్ప తుఫాన్ తగ్గే వరకు ప్రయాణాలు మాను కోవాలి అని ప్రజలకీ సూచించారు.

## ముంథా తుఫాన్‌పై అధికారులు అప్రమత్తం

**- ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**బాడంగి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ముంథా తుఫాన్ ప్రభావంతో బాడంగి మండలంలోని 25 పంచాయతీల ప్రజలు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా వివిధ డిపార్ట్మెంటుకు చెందిన గ్రామ, మండల అధికారులుఅప్రమత్తంగా ఉండాలని. మండల ప్రత్యేక అధికారి డి.డి.ఓ కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, తహసీల్దార్ కె. వరప్రసాద్ అన్నారు మంగళవారం వాడాడ, పింద్రంగివలస, బాడంగి



తదితర గ్రామాల్లో తుఫాన్ పరిస్థితులను వారు పర్యవేక్షించారు. పింద్రంగివలస చెరువు ట్యాంకు కొంత భాగం కోతకు గురవడంతో దానిని వారు స్వయంగా పరిశీలించి, వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ“ప్రజలందరూ తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలి. గ్రామస్థులు బయటకు అవసరమైతే తప్ప వెళ్లరాదు. అధికారులు, గ్రామ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి,” అని సూచించారు. అలాగే, ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## గని బంటాను పరిశీలించిన ఎస్ఐ లోకేశ్వరరావు.!

**- తుఫాను ప్రభావత ప్రాంతాల్లో ఎస్ఐ సుడిగాలి పర్యటన.!**



**మెరకముడిదాం, అక్టోబరు28, మేజర్‌న్యూస్:** మొంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో బుధరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. చినబంటుపల్లి, చెల్లాపురం, బైరిపురం , గర్భాం గ్రామాలను సందర్శించారు. చెల్లాపురం పంచాయతీలో గల” గని బంటా “పక్కన ప్రమాదం అంచులో ఉన్న తారు రోడ్డును మంగళవారం పరిశీలించారు. ప్రమాద తీవ్రతను అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద తీవ్రతలు గుర్తించిన ఎస్సై లోకేశ్వరరావు అధికారులకు రోడ్డు సమస్యను నివేదిస్తామన్నారు. అనంతరం పునరావాస కేంద్రాల వివరాలపై గర్భాం జిల్లా పరిస్థితి ఉన్నత పాఠశాలలో ఉద్యోగులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఏఎస్ఐ, పీసీలు ఉన్నారు.

## మెంథా తుఫాన్ కారణం గా నేలకొరిగిన వరి పంట

**లక్క వరపు కోట, అక్టోబర్ 28, మేజర్ న్యూస్:** సోమవారం నుంచి మెంథా తుఫాన్ కారణం గా కురుస్తున్న వర్షాలు వలన లక్కవరపుకోటమండల రైతులు తగు అప్రమత్తంగా ఉండమని వ్యవసాయశాఖఏ ఓ హరి కృష్ణ రైతులకు విజ్ఞప్తి చేసారు, చెరువుగట్లు మరియు కాలువగట్లు జాగర్తగా పరిరక్షించుకోవాలని తెలిపారు మండలం లోని 9 రెవిన్యూ గ్రామాలలో 19 మంది రైతులకు చెందిన 5.67ఎకరాల వరి పంట నెలకొరగడం జరిగినది అని తుఫాన్ తీవ్రత కారణంగా గాలి ఎక్కువ గా లేక పోవడం తో పంట నష్టం ఇప్పటికి తక్కువ గానే జరిగింది అని పొలాల్లో నీరు ఎక్కువ చేరడం వలన తెగుళ్లు సోకే అవకాశం ఉండేది రైతులు ఎప్పటికప్పుడు తమ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంట రక్షణ చర్యలు తీసుకోవాలి అని సూచించారు

## వెగావతి నదికి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన తహాశీల్దార్



**తె ర్లాం, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** నంద బలగ కుసుమూరు గ్రామాలు కు చేరువలో ఉన్న వేగావతి నది ప్రవాహం ఉధృతం కావడం వలన ప్రజలు అటు వైపు వెళ్లకుండా హెచ్చరిక బోర్డు ను తహాశీల్దార్ జి హేమంత్ కుమార్ రాత్రి పూట ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల ప్రజలు భద్రత కోసం రాత్రి పూట తమ సిబ్బందితో కలిసి అక్కడ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలపైన దృష్టి సారించారు. గ్రామాల్లో దండోరా వేయించి అప్రమత్తం చేయించిన ఎలాంటి ప్రమాదాలు గురవ్వూ తారేమోనని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్న ఆలోచనతో అక్కడే సిబ్బందితో మకాం వేయడం పట్ల ఆగ్రా మ స్తులు వారికి అభినందనలు తెలిపారు..ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు వీఆర్వో లు ఆమిటి శ్రీనివాసరావు సుధాకర్ వి.అర్. ఎ.లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారి చేతుల మీదుగా 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ

**లక్కవరపుకోట, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామా 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఎస్.కోట శాసనసభ్యురాలు శ కోళ్ల లలిత కుమారి మంగళవారం ఆవిష్కరించారు. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో పల్లా నాగార్జున, ఆధ్యారెడ్డి, భావన నీలిపి హీరో హీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లాఈ మూవీ ని నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు సైలెంట్‌గా వచ్చి పెద్ద సంచలనం సృష్టిస్తాయిఅని. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా హృదయాన్ని తాకే సబ్జెక్ట్‌ని చాలా అద్భుతంగా తెరపైకి తీసుకొస్తున్నారు అన్నారు. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెస్ చేసిందని. సినిమా కూడా అలాగే అద్భుతంగా ఉండబోతోందనే నమ్మకం ఉంది,అని ముందుగా చిత్రయూనిట్‌కు అభినందనలు" అని అన్నారు. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ మా సినిమా ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించిన నటకిరీటి రాజేంద్రప్రసాద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు. ఆయన అభినందనలు మాకు మరింత నమ్మకం, ఉత్సాహం ఇచ్చాయిఅని. అదే ఉత్సాహంతో సినిమాను మరింతా అద్భుతంగా చిత్రించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం," అని తెలిపారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ రోలుగుంట సూరి' ఒక రియలిస్టిక్ విలేజ్ డ్రామా.



భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైన ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందిఅని. మా టీమ్‌లో ప్రతి ఒక్కరు అద్భుతంగా తమ ప్రతిభను చూపుతున్నారు.అన్నారు ఈ సినిమా తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందనే వుతుందనే నమ్మకం మాకు ఉంది," అని ఆశభావం వ్యక్తం చేశారు ఇలాంటి సినిమాలు గ్రామీణ జీవన శైలిని, భావోద్వేగాలను నిజ జీవితానికి దగ్గరగా చూపిస్తాయని యూనిట్ సభ్యులు తెలిపారు. 'ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ,పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల శ్రీను, సర్పంచ్ రాము,గండి శ్రీరామూర్తి,బంగారు రమేష్,చక్కా కిరణ్, అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం లో ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్

**విజయనగరం టౌన్, అక్టోబరు 28, మేజర్‌న్యూస్:** దేశ విదేశాలలో ఎంతో మందిని మోటివేషనల్ స్పీకర్స్ గా ట్రైనర్స్ గా తయారు చేస్తున్న గురూజీ గంప నాగేశ్వర రావు ఆధ్వర్యం లో నడపబడుతున్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ ఇప్పుడు మన విజయనగరం లో జరుగుతుందని రీజినల్



ప్రెసిడెంట్ కె ఆర్ కె రాజు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోనూ ఒక ప్రకటనలో తెలిపారు దేశవ్యాప్తం గా నిష్ణాతులైన ట్రైనర్స్ తో ప్రతి రోజు ఒక ట్రైనర్ తో ఆన్లైన్ లో క్లాసెస్ ఇవ్వబడతాయని ఈ క్లాస్ అన్ని పూర్తిగా ఉచితం గా అందించబడతాయని తెలిపారు విద్యార్థులు నిరుద్యోగులు గృహిణులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు మార్కెటింగ్ రియల్ ఎస్టేట్ వారికి ఇది బాగా ఉపయోగం అని తెలిపారు ఈ క్లాస్ ద్వారా అనర్గళం గా మాట్లాడటమే కాకుండా జీవితం లో మనకి మనమే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి కి చేరుకోవటానికి ఉపయోగపడుతుందని తెలిపారు కోర్సు పూర్తి అయిన తరువాత రెండు రోజుల పాటు కాన్ఫరెన్స్ హాల్ లో ఆఫ్లైన్ ట్రైనింగ్ ఇవ్వబడుతుంది అనంతరం వారికి సర్టిఫైడ్ ట్రైనర్ గా సర్టిఫికేట్ కూడా అందజేయబడుతుందని తెలిపారు ఆసక్తి గలవారు 8978947752 లేదా 9949092425 నంబర్లను సంప్రదించాలని కోరారు

# తుఫాన్ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**– సమీక్ష సమావేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్**

**బొబ్బిలి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** "మెంతా" తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొను నిమిత్తం పురపాలక అధికారులతో అత్యవసర సమావేశం లో మున్సిపల్ చైర్మన్ శరత్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో 24 గంటల పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ఈ ఫోన్ నెంబర్: 9989817042 కు సంప్రదించాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లలో సంప్రదించవలసినదిగా తెలియజేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలను సందర్శించి అక్కడున్న ప్రజలకు మరియు భవన యజమానులకు ఆయా భవనాల నుండి ఖాళీ చేయించి వారిని రి హబిటేషణ్ సెంటర్లకు తరలించవలసినదిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద జనరేటర్ ను ఏర్పాటు చేసి మరియు అవసరమైన చోట త్రాగునీటి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, మంచి నీరు ఎక్కడ కలుషితం కాకుండా ఉండేలాగా చూడాలని, ఎలక్ట్రికల్ పోల్స్ కు కరెంట్ తీగలు వ్రేలాడ కుండా అలానే పాత ఎలక్ట్రికల్ పోల్స్ నుంచి కరెంట్ ప్రసారములు లేకుండా ఎప్పటికప్పుడు వార్డులలో పర్యవేక్షించాలని అందుపై శీఘ్ర చర్యలు తీసుకోనవల్సినదిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి మరియు అసిస్టెంట్ ఇంజనీర్లకు సూచనలు జారీ చేశారు. శానిటేషన్ కు



ఆటంకం ఏర్పడకుండా పూర్తిస్థాయి సిబ్బంది, వాహనములు, పవర్ కటింగ్ మిషన్లు, బాబ్ కాట్ మరియు జెసిబి మొదలగు యంత్రాలు అందుబాటులో ఉంచాలని, కాలువలలో మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోనవల్సినదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి సూచనలు జారీ చేశారు. కురుస్తున్న భారీ వర్షాలు వలన చెరువులు మరియు పుట్టలలో గల వివిధ రకాల పాములు పరిసర ప్రాంతాలలో ఉండే ఇళ్లలో చొరబడే అవకాశం ఉన్నందున పాములు పట్టే వారిని గుర్తించి సిద్ధంగా ఉంచి అవసరమైన చోట వారి సేవలు వినియోగించవసినదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవెన్యూ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ , మరియు శానీటరి ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా అందుబాటులో ఉండాల్సిందే

**– భోగాపురం రెవిన్యూ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించిన ఎమ్మెల్యే మాధవి**

భోగాపురం, అక్టోబర్ 28: మేజర్ న్యూస్: తుఫాను ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే అధికారులంతా అందుబాటులో ఉండాల్సిందేనని నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి స్పష్టం చేశారు. భోగాపురం రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ విభాగాన్ని పరిశీలించి మరో రెండు రోజులపాటు తుఫాను ప్రభావం ఎలా ఉంటుందో తెలియదని, 24



గంటలు కంట్రోల్ వ్యవస్థ కచ్చితంగా ఉండాలన్నారు. గ్రామాల వారీగా అందుతున్న సమాచారాన్ని పరిశీలించి, విద్యుత్, రవాణా, రహదారి, వైద్య, సహాయక చర్యలపై అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. తాసిల్దార్ రవణమ్మ, ఉప తాసిల్దారు హరి, ఎంపీడీవో స్వరూప రాణి, యు పి ఆర్ డి గాయత్రి, మండల సర్వేయర్ శివాజీ తదితర అధికార సిబ్బందితో అత్యవసర స్పందన బృందాల పనితీరును సమీక్షించి, తక్షణ సహాయం అవసరమైన ప్రాంతాలను గుర్తించారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఎవరికోసం?

**– బడా కార్పోరేట్ కంపెనీలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న జిల్లా అధికార యంత్రాంగం**

**అరకులోయ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం పాడేరు లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిపుణుల కమిటీతో సమావేశం నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదివాసులను రెచ్చగొట్టే పనులు చేపడుతున్నట్టు భావిస్తున్నామని అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పోరాట వ్యతిరేక కమిటీ జిల్లా కో కన్వీనర్లు కిల్లో. జగన్నాథం,వంతల.హరి అన్నారు.అరకులోయ మండల కేంద్రంలో గిరిజన నాయకులు విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఇటీవల పాడేరులో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆదివాసులకు రెచ్చగొట్టే విధంగా సర్వేలు చేస్తామని, ప్రజాభిప్రాయాలను సేకరిస్తామని,ఇందుకు అవసరమైన గ్రామసభ అనుమతులను తీసుకునేందుకు త్వరలో షెడ్యూల్ ప్రకటిస్తామనడం ఆదివాసులకు హైడ్రో పవర్ ప్రాజెక్టులను నిర్మించి జల సమాధి చేయడం కోసమే అనిపిస్తోందన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఐదవ షెడ్యూల్ భూభాగంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం బడా కార్పొరేట్ నవయుగ అదాని,శిరిడి సాయి,ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్ మెగా ప్రైవేటు కంపెనీలకు భూ యాజమాన్య హక్కు చెల్లదని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో బడా కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు,హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిపుణులు ఎలా సమావేశమయ్యారని వారు ప్రశ్నించారు.సమావేశంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం,పి ఎస్ పి ప్రాజెక్టు యొక్క ఆవశ్యకత,గ్రీన్ ఎనర్జీ యొక్క అనివార్యమైన అవసరం,ఉద్యోగ ఉపాధి అవకాశాలు,కనెక్టివిటీ,సీసీ రోడ్లు,టెలి కమ్యూనికేషన్ నెట్వర్క్,ఆరోగ్య క్లినిక్లు, కమ్యూనిటీ భవనాలు, రవాణా సౌకర్యాలు,పాఠశాల భవనాలు వస్తాయని,హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల అటవీ భూములు కేవలం 116 ఎకరాలు,ప్రైవేట్ భూములు 1302 ఎకరాలు మాత్రమే ప్రభావితమవుతాయని, కేవలం 304 ఎకరాల భూములు మాత్రమే ముంపుకు గురవుతాయని, మొత్తం 72 గుడిసెలు మాత్రమే ముంపు గురవుతాయని జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించడం బడా కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్లుగా వ్యవహరించడం,అబద్ధపు ప్రచారం చేయడమే అవుతుందని వారు పేర్కొన్నారు. డ్రోన్లు ఎగరేస్తున్న వారిపై ఇప్పటివరకు ఎవరు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అయితే హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసి రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం అధికారులకు తగదని వారు చెప్పారు. చిట్టంవలస,గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం జరిగితే అనంతగిరి, అరకులోయ,హుకుంపేట మండలాల పరిధిలో 15 వేల ఎకరాల జిరాయితి భూములు, వేలాది ఎకరాల అటవీ భూములు,కాఫీ, మిరియాల తోటలు,అరటి తోటలు,వందల గ్రామాల్లో నివసిస్తున్న వేలాదిమంది ఆదివాసులు నిరాశ్రయులవు తారని,హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల మూడు మండలాల పరిధిలో పాఠశాల భవనాలు,కనెక్టివిటీ రోడ్లు,




టెలికమ్యూనికేషన్స్,ఉప ఆరోగ్య కేంద్రాలు జల సమాధి అవుతాయని, హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరిట ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి హక్కులు,చట్టాలు 1/70 చట్టం,అటవీ హక్కుల గుర్తింపు చట్టం, పెసా గ్రామసభ చట్టం ఉల్లంఘించి గత 70 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని జల సమాధి చేసి ఆదివాసీ ప్రాంతాన్ని విధ్వంసం సృష్టించి కొత్తగా అభివృద్ధి చేస్తామని ప్రకటించడం హాస్యస్పదంగా ఉందని వారు తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం ఆదివాసుల పక్షాన ఆదివాసులకు రక్షకులుగా ఉండాలని,దీనికి భిన్నంగా అధికారులు ఉంటూ ఆదివాసి ప్రాంతాన్ని జల సమాధి చేసి విధ్వంసం సృష్టించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బడా కార్పొరేట్ నవయుగ అదాని శిరిడి సాయి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్ మెగా కంపెనీల తరఫున మాట్లాడటం ఆదివాసులకు నట్టేట ముంచడమే అవుతుందని వారు చెప్పారు.ఇప్పటికైన తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలు,అటవీ పర్యావరణ అనుమతులు, జీవోలు 2, 13 , 51 రద్దు చేసి ఆదివాసులకు అండగా నిలవాలని కిల్లో.జగన్నాథం, వంతల.హరి డిమాండ్ చేశారు.లేనిపక్షంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకంగా ఆదివాసుల పోరాట ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో పలువురు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పోరాట వ్యతిరేక కమిటీ ప్రతినిధులు,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు భయం గుప్పిట్లో కొండవాలు ప్రజలు

**– తుఫాన్ ప్రభావిత ముంపు ప్రాంతాలలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత – అధికారులను అప్రమత్తం చేసి రక్షణ చర్యలు చేపట్టిన హేమలత**



**మధురవాడ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** 'మొంథా' తుఫాన్ ప్రభావంతో మధురవాడ ప్రాంతంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలతో పాటు ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.కాలువలు పొంగిపొర్లాయి,ఇళ్లలోకి నీరు చేరింది. ఈవిపత్కర పరిస్థితుల నేపథ్యంలో, జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అప్రమత్తమై వెంటనే రంగంలోకి దిగారు.జోరు వానను సైతం లెక్కచేయకుండా శారదనగర్, అయ్యప్పనగర్, సాయిరాంకాలనీ, స్వయంకృషినగర్ వంటి కొండవాలు ప్రాంతాలలో పర్యటించి,ప్రజలకు భరోసా కల్పించారు. తక్షణ చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు:కార్పొరేటర్ హేమలత వెంటనే జీవీఎంసీ అధికారులకు స్థానిక సమస్యలను వివరించి,తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె చొరవతో మారికవలసలోని కళ్యాణ మండపంలో ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవసరమైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు,ఈ పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మొల్లి హేమలత, జోనల్ కమిషనర్ కె. కనకమహాలక్ష్మి వారితో కలిసి 5వ వార్డ్ కాలనీలోరోడ్డు నీటితో నిండిన పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారిపై నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఓ కళాశాల గోడను గుర్తించారు. యాజమాన్యంతో చర్చించి, జేసీబీ సాయంతో కాలువను ఏర్పాటు చేయించి నీరు సజావుగా వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు. అలాగే, జలమయమైన అయోధ్యనగర్ లే-అవుట్ ప్రాంతాన్ని కూడా ఆమె పర్యటించారు. ఇంతటి కష్టకాలంలో, జోరు వర్షంలోనూ యువ కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రజల పక్షాన నిలబడి, వారి కష్టాలను అధికారులకు వివరిస్తూ, సమన్వయం చేసిన తీరును స్థానిక ప్రజలు ముక్తకంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శాంతి రాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ రాజా రవి, డి ఇ మణికుమార్, ఏ ఈ తిరుమలరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన గంటా

**– ప్రజలందరూ ఇంటి నుండి బయటకు రావద్దు**

**– తుఫాన్ తీవ్రత తగ్గే వరకు అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**– అధికారులకు దిశ నిర్దేశం చేసిన గంటా**



**పద్మనాభం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను మంగళవారం భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు పరిశీలించారు. ముఖ్యంగా గోస్థని నదికి ఆనుకొని ఉన్న పాండ్రంగి పంచాయతీలో పర్యటించారు. అనంతరం పాండ్రంగి సచివాలయంలో అధికారులు ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తుఫాన్ వలన ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై దిశ నిర్దేశం చేశారు. గంటా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని, అదేవిధంగా అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్ని గ్రామాల నాయకులకు, మండల నాయకులకు ఆదేశించారు. అధికారులు సూచించిన సూచనలు మేరకు ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, తుఫాను తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు, వర్షం పడే అవకాశం ఉండడంతో ప్రజలందరూ ఇళ్లలోనే ఉండాలని గంటా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసరం అయితే తప్ప ప్రజలెవరూ బయటకు రావద్దని గంటా తెలిపారు. అత్యవసరం అయితే మండల కేంద్రంలో 24 గంటలు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలందరి మేలుకొరకై పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో మంచినీళ్ల సమస్య, ఆరోగ్య, విద్యుత్ శాఖలకు సంబంధించి ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కాకర ఆనందరావు, ఎంపీడీవో కె రూపేష్, పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్, మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ, మండల టిడిపి మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, మహంతి అప్పల రమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన చిన్న శ్రీను



**ఆనందపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో మంగళవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన తర్లువాడ పంచాయతీ,పేకేరు,సిర్లపాలెం గ్రామాల్లో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పర్యటించారు. పర్యటన లో బాగంగా ఆయన భారీ ఎత్తున పోటెత్తిన వరద దాటికి కుసులవాడ గెడ్డకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వర్షాలు వలన నష్టపోయి ఎలాంటి ఆధారం లేని పేదలకు నిత్యావసర సరుకులు అందించారు. తుఫాన్ ప్రభావం ఉనచన రోజులు నిత్యం నాయకులు కార్యకర్తలు ప్రజలు కు అందుబాటులో ఉండాలని,ప్రజలకు అవసరమగు ఏర్పాట్లు చేయాలని,మరీ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుడిసేల్లో పెంకు ఇళ్ళల్లో నివశించే వారికి పురావాసు కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించే చర్తలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో నాకు సమాచారం అందిస్తే నేను మీకు అందుబాటులో ఉంటానని సూచించారు. ఈ పర్యటన లో ఆనందపురం మండలం పార్టీ అధ్యక్షులు బంక సత్యం – వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను – మండలం ఉపాధ్యక్షులు శినగం దాము – కోరాడ ముసలి నాయుడు – వర్కింగ్ కమిటీ అద్యక్షులు మజ్జి వెంకట్రావు – తదితరులు పాల్గొన్నారు

## తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో తుఫాను ప్రభావంతో కోతకు గురైన కల్వర్టు పరిశీలించి.. వెంటనే చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, ఎండీఓ జానకి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై ముంపునకు గురైన పొలాలను గుర్తించి.. వాటి జాబితాలను తయారు చేయాలని చెప్పారు. పొడుగుపాలెం గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పంట కాలువలు కల్వర్టులను పరిశీలించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, శిర్లపాలెం సర్పంచ్ అప్పలనాయుడు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, చందగలక్ష్మి. ఎంపీటీసీ రెడ్డి బాబు, పార్టీ నాయకులు గండ్రెడ్డి సోమినాయుడు, మహంతి శివాజీ, రేగాని ఆదినారాయణ, లక్ష్మణరావు, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండండి

**– భీమిలి వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు**



**పద్మనాభం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ మంగళవారం తీరం దాటే సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో, ఆ సమయంలో ప్రజలందరూ సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తుఫాన్ ముంపు ప్రాంతాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు. ప్రజలందరూ అధికారులు సూచించిన సూచనలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇటువంటి తీవ్ర విపత్తులను ఎదుర్కొనే సమయంలో అందరూ ముందుడగు వేసి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ముఖ్యంగా గోస్థని నదికి ఆనుకొని ఉన్న లోతట్టు గ్రామాలలో అధికారులు ప్రత్యేకమైన నిఘా ఉంచాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు పద్మనాభం మండలం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి



**– చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ సూచన**

**భీమునిపట్నం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** వాతావరణ శాఖ సమాచారం ప్రకారం "మెంథా" తుఫాను తీవ్రత పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో భీమిలి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు అత్యవసరమైన పరిస్థితులలో తప్ప ఇళ్లనుండీ బయటకు వెళ్లకూడదని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తెలిపారు. తీర ప్రాంత ప్రజలు వేటకు వెళ్లకూడదని ఆమె విజ్ఞప్తి చేశారు. తుఫాను తీవ్రత పెరగడంతో చెట్లు కూలిపోవడం, పిడుగులు పడడం వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండి, ప్రభుత్వ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు.

# నదీ ప్రవాహం లా మారిన పాత పరదేశిపాలెం గెడ్డలో నిలిచిపోయిన రాకపోకలు

**- అవస్థలు పడ్డ పలు గ్రామాల ప్రజలు**
**- డంపింగ్ యార్డ్ గెడ్డ ఉగ్రరూపం**
**- నిలిచిపోయిన చెత్త సేకరణ వాహనాలు**
**-రాకపోకలు బంద్, స్తంభించిన జనజీవనం**



**మధురవాడ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** కాపులుప్పాడ, పాత పరదేశిపాలెం, పరదేశీపాలెం గ్రామాలకు స్థానికంగా ఉన్న గెడ్డ ఉధృతి తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పెరిగి, పాత పరదేశిపాలెం గ్రామ ప్రజలు, డంపింగ్ యార్డ్ పాత పరదేశీ పాలెం నూతన కాలనీ, కాపులుప్పాడ ప్రజలు నరకం చూస్తున్నారు. వరద నీరు పోటెత్తడంతో గెడ్డపై వంతెన ఎత్తు లేకపోవడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వంతెన పై నుండి వరద నీరు నదీ ప్రవాహంలా ప్రవహించింది. దీంతో భీమిలి పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. నిత్యం చిన్న పాటి వర్షానికి ఆ వంతెన నీట మునిగిపోవటంతో అత్యవసర పనుల మీద బయటకు వెళ్లాలన్నా, చికిత్స కోసం ఆసుపత్రికి చేరుకోవాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచూ వర్షం పడితే డంపింగ్ యార్డ్ గెడ్డ ఉధృతి కారణంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు తమ గమ్యస్థానాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన పరిసర ప్రాంతాల ప్రజలు తరచూ ఇబ్బంది పడుతూనే ఉన్నారు. పాత పరదేశిపాలెం, కొత్తగా కొండపేటలో మంజూరైన నివాసాల ప్రజలు ఆ ప్రాంతంలో గెడ్డ పొంగితే వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని ఆసుపత్రికి తరలించలేని దయనీయ పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ఆ వంతెన తీరు మారటం లేదు. స్థానిక గ్రామస్తులు ఈసమస్యను గురించి ఎన్నో ఏళు గా మొరపెట్టుకుంటున్నా ఎన్ని ప్రభుత్వాలు మారినా గెడ్డపై శాశ్వత వంతెన నిర్మాణానికి లేదా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాలుగవ వార్డ్ కార్పొరేటర్ కొండబాబు పట్టించుకునే ఆలోచనే చేయటం లేదు అంటున్నారు. అన్ని వార్డులలో అందరు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు పార్టీలకు అతీతంగా తుఫాన్ ప్రభావిత నష్ట ప్రాంతాలలో పర్యటన చేస్తూ సమాచారం సేకరిస్తూ ఏదో విధంగా ప్రత్యామ్నాయం చూస్తూ ఆదుకుంటున్నారు. నాలుగో వార్డులో ప్రభుత్వం మారిన ఏడాదిన్నార నుండి కార్పొరేటర్ ఉన్నారా లేక విదేశాలకు వెళ్ళారా? అన్నట్టు వ్యవహారిస్తున్నారు అని వాపోయారు. సమస్యలను తెలిపేందుకు అయన వద్దకు వెళ్లి మొరపెట్టుకున్న "హ" సరే అంటూ మొహం చాటేస్తున్నారంటూ వార్డు ప్రజలు త్వరలో నాలుగోవార్డ్ కార్పొరేటర్ అదృశ్యం అయ్యారని పిర్యాదు చేసేందుకు సిద్దపడుతున్నట్లు సమాచారం. కార్పొరేటర్ పట్టించుకోక, ఆ గ్రామంలో సరైన కూటమి నేతలు లేక ఆ గ్రామాలను అధికారులు పట్టించు కోవటం లేదని అంటున్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు తన నియోజకవర్గం లో పాత పరదేశీపాలెం, నూతన కాలనీలో 345 గృహాలు ఉన్న కాలనీ సమస్యల ను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎంపీటీసీ జోగినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ సుంకరి

**-స్వర్గీయ బూర్లె చిన్నం నాయుడు చిరస్మరణీయుడు**

**గుర్ల, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** గుర్ల మండలం, బూర్లెపేట గ్రామానికి చెందిన పకీరుకిట్టలి ఎంపీటీసీ బూర్లె జోగినాయుడు తండ్రి చిన్నంనాయుడు ఇటీవల స్వర్గస్తులైయ్యారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి బూర్లె పేట వెళ్లి జోగినాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, తెట్టంగి సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాలతో మంచి సన్నిహిత సంబంధాలు కలిగి, ఇతోదికంగా ఎంతో మందికి సహాయం చేసిన బూర్లె చిన్నం నాయుడు చిరస్మరణీయుడని, తండ్రి మంచితనంతో కొడుకు జోగి నయుడు ఎంపీటీసీగా సేవలందిస్తున్నారని పేర్కొంటూ, స్వర్గీయ చిన్నంనాయుడు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన తరపున ప్రగాఢ సంతాపాన్ని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తిమనాన లక్షుంనాయుడు, బూర్లె మురళి శ్రీను నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన ఏకేసి కాలనీ ని సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ముంపుకు గురైన మల్కాపురంలోని ఏకేసి కాలనీలోని వర్షపు వరద నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మొంథా తుఫాన్ కారణంగా ముంపుకు గురైన 5వ జోన్ 40వ వార్డు పరిధిలోని మల్కాపురంలోని ఏకేసి కాలనీ ని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావం వలన నగరంలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతమైన మల్కాపురంలోని ఏకేసి కాలనీ తో పాటు ప్రధాన రహదారి జలమయమై ముంపుకు గురైనందున తక్షణమే ఆ వర్షపు నీటిని సక్రమంగా పోయేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఏకేసి కాలనీ ముంపుకు గురి అయ్యేందుకు పైన ఉన్న రెండు కాలువలు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయి ఉన్నందున ఆయా కాలువలలో మురుగు పోయేందుకు వీలు లేకుండా హెచ్.పి.సి.ఎల్, బి.ఎస్.ఎన్.ఎల్ పైపులైన్లు కాలువకు అడ్డంగా ఉన్నందున వ్యర్థాలు పైపులైన్లకు చిక్కుకొని వరద నీరు పోయే మార్గము లేక వరద నీరు ఏకేసి కాలనీ పై వైపు వస్తుందని పేర్కొన్నారు. జీవీఎంసీ యంత్రాంగం జెసిబి లతో కాలువలోని వర్షపు నీరు పోయేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాలనీలోకి వరద నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలోని వరద నీరు పోయేందుకు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉంటే ఏకేసి కాలనీలోని నివసిస్తున్న 436 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కమిషనర్ 5వ జోనల్ కమిషనర్ రామును ఆదేశించారు. అనంతరం కాలనీవాసులతో కమిషనర్ మాట్లాడుతూ కాలువలో వ్యర్థాలు పేరుకుపోయినందున వరద నీరు కాలనీలోకి వచ్చిందని, వరద నీరు పోయేంతవరకు కాలనీవాసులు సమీపంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రమైన కళ్యాణ మండపంలో తల దాచుకోవాలని అక్కడ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం



జరుగుతుందని ప్రజలు జివిఎంసి అధికారులకు సహకరించాలని కమిషనర్ వారికి వివరించారు.

అనంతరం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఏకేసి కాలనీ ముంపు గురవుతుందని, దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని శాసనసభ్యులు జీవీఎంసీ కమిషనర్ను కోరారు. కాలనీలోని పాటు ప్రధాన రహదారి ముంపుకు గురవుతుందని తక్షణమే వరద నీటిని తొలిగించే ప్రక్రియ జీవీఎంసీ యంత్రాంగం చేపట్టిందని తెలిపారు. అవసరమైతే కాలనీవాసులను పునరావస కేంద్రాలకు తరలిస్తామని శాసనసభ్యులు తెలిపారు. ప్రధాన గెడ్డలోని వ్యర్థాలు అధికంగా పేరుకుపోవడం వలన కాలువలోని వర్షపు వరద నీరు వెళ్లే మార్గం లేక ఆ వరద నీరు కాలనీలో తో పాటు ప్రధాన రహదారి లోనికి చేరిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వరద నీరు వలన కాలనీ ముంపు గురి కాకుండా శాశ్వత మైన చర్యలు చేపడతామని శాసనసభ్యులు తెలిపారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన సంధ్యా రత్నప్రభ



**అనందపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో తుఫాన్ దాటికి ముంపుకు గురైన ప్రాంతాలు పొడుగుపాలెం, గొట్టిపల్లి, కుసులువాడలో నీటి ముంపునకు గురైన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .సంధ్య రత్నప్రభ సందర్శించారు. పొడుగుపాలెం గ్రామంలో సుమారు 58 ఎకరాలు వరకూ ముంపుకు గురైనట్లు, అలాగే మొత్తం మండలంలో సుమారు 94 ఎకరాలు ముంపుకు గురైనట్లు తెలియజేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు మండలంలో 1633 ఎకరాలకు వరకు వరి పంట వేసినట్లు తెలిపారు. ఇంతవరకు ఎక్కడ కూడా వరి కోత జరగలేదు కనుక వీధుల గాలుల వలన చేను ఎక్కడైనా పడిపోతే అక్కడ పాయలుగా తీయించి నీటి నిల్వలను బయటకు పంపించేందుకు ఏర్పాటు చేయాలి. అవసరమైతే ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పడిపోయిన వరిపనాలపై చల్లలని తగ్గు సూచనలు ఇచ్చారు.

# డిస్ట్రిక్ట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏ ఈ కోళ్ల ఫారం పరిశీలన



**అనందపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామం పంచాయతీ పరిధిలోగల కాలనీలో అక్కడ కోళ్ల ఫారం వల్ల దాదాపు 100 కుటుంబాల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పంచాయితీ సెక్రెటరీ కి యం పీ డి ఓ అధికారి కి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ అదికరిగారికి ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ కార్యాలయానికి జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది ఇప్పటికి రెండు నెలలు అయినప్పటికీ కూడా ఈ సమస్యతో పరిష్కారం కాలేదు కానీ ఈ రోజు పొల్యూషన్ బోర్డు ఏఈ సూర్య కళ వచ్చి అక్కడ ఉన్నటువంటి కోళ్ల పారాన్ని పరిశీలించి చుట్టుపక్కల దాదాపు 100 కుటుంబాల ప్రజలతో వాళ్లు పడుతున్న సమస్యలను అడిగినప్పుడు అక్కడ ఉన్న ప్రజలు వృద్ధులు ఈ కోళ్ల ఫారం దోమలు ఈగలు అనేక విష జ్వరాలు టైఫాయిడ్ చేయ క్యాన్సర్ వంటి అనేక వ్యాధులు వస్తున్నాయని దుర్వాసన చనిపోయిన కోళ్ళని కుక్కలు తీసుకొచ్చి మా ఇంటి ముందున పడేస్తున్నాయని దయచేసి ఈ యొక్క కోళ్లపారాన్ని తొలగించాలని సూర్యకల కి తెలియజేయడం జరిగింది త్వరలోనే మీకు న్యాయం జరుగుతుందని రిపోర్ట్ తయారు చేసి జిల్లా వైదాధికారులకు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.

# త్రాగునీరు అందచేసిన నాగోతి సూర్యప్రకాశ్




**మధురవాడ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంథా తుపాను కారణంగా ఆదిత్య నగర్, మధురవాడ 7వవార్డ్ పరిధిలో ప్రజలకు తాగునీటి అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాశ్ స్పందించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గంటా శ్రీనివాస్ రావు సూచనలతో వార్డ్ కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ సహకారంతో మంచినీటి ట్యాంకర్ లు రప్పించి మంచినీటిని అందచేశారు. ప్రజలకు తుఫాన్ వల్ల ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా చూడాలని గంటా సూచించారని ఆయన తెలిపారు.

# పలు గ్రామాల్లో నేలమట్టమైన వరి పంటలు...ఆందోళనలో అన్నదాతలు

- ఉద్దవోలులో నీటి ముంపులో కోసిన వరిపంట
- సూచనలు సలహాలు అందజేయని వ్యవసాయ శాఖ
- వరిపంట నేల మట్టమయిన తెలియజేసిన రైతు జగదీశ్వరరావు







**గరుగుబిల్లి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:**ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా కురు స్తున్న వర్షాలు మరియు ఈదురు గాలులు కారణంగా ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వరి పంటలు చేతికందే వరకు నమ్మకం లేక పోవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తుఫాను కారణంగా వీస్తున్న గాలులు, కురు స్తున్న వర్షాలకు ఒకవైపు,మరి కొద్ది రోజుల్లో చేతి కందుతాయన్న వరి పంటలు నేల మట్టమవ్వడం...ఇంకో వైపు పలు గ్రామాల్లో కోసిన వరి పంటలు తడిసి ముద్దవ్వడంతో అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. వరి పంటలు పండించేందుకు ఈ ఏడాది దాదాపుగా పెట్టుబడి పూర్త యింది.అయితే ఈతరుణంలో మెందా తుఫాన్ కారణంగా మరో పది పదిహేను రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు ఈదురు గాలులకు నేలమట్లమవుతుండ డంతో ఏం చేయాలో తెలియక అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గరుగుబిల్లి,హిక్కిం వలస,బురదవెంకటాపురం,పెద్దూరు, ఉద్దవోలు,కొత్తపల్లి, శివ్వాం గొట్టి వలస,మరుపెంట, సాంబన్నవలస తదితర గ్రామాల్లో పలువురు రైతుల కు చెందిన వరి పంటలు నేల మట్ట మయ్యాయి. వరి పంట నేలమట్టం అవడంతో ఏమి చేయాలో తెలియ డం లేదని గరుగుబిల్లి గ్రామానికి చెందిన రైతు జాగాన జగదీశ్వరరావు తదితర రైతులు మంగళవారం విలేకరులకు తెలిపారు.అదే విధంగా ఉద్దవోలు గ్రామంలో పలువురు రైతులకు చెందిన కోసిన వరి పంటలు తడిసి ముద్దవ్వడంతో పాటు ప్రస్తుతం నీటిము%శీ%పులో కోసి న వరి పంట ఉండడంతో పూర్తిగా పాడైందని రైతులు తెలిపారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం వరి పంటలు కొన్ని చోట్ల తుఫాన్ కారణంగా పడిపోగా మరికొన్నిచోట్ల కోసిన వరి పంట వర్షం కారణంగా తడిసి ముద్దవు తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధి కారులు తగు సూచనలు, సలహాల ను అందజేయకుండా కార్యాలయాల కే పరిమితమవుతున్నారన్న విమ ర్శలు వినిపిస్తున్నాయి.వరి పంట పొలాల్లో పర్యటించి రైతులకు ప్రస్తుతం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై తగు సూచనలు, సలహా లను అందజేయాల్సి ఉన్నప్పటికీ కనీసం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ అధి కారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రైతులకు సూచనలు, సలహాలను ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెం ట్లు మొబైల్ ఫోన్ లో గ్రూపును క్రియేట్ చేసి రైతులకు సమాచారం అందజేస్తు న్నారు.అయితే గ్రామంలోని రచ్చబండ లేదా రామమందిరం వద్ద రైతులతో సమా వేశం ఏర్పాటు చేసి తుఫాన్ కు సంబం ధించిన సమాచారమును ఎందుకు తెలియజేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నా రు.వాట్సాప్ ద్వారా పంపించిన సమాచారమును ఎంత మంది రైతులు తెలుసుకుం టున్నారో లేదో అనే విషయమును అగ్రికల్చర్ అసిస్టెం ట్లు పరి శీలన చేయకుండా ఏదో గ్రూపులో సమాచారం చేరవేశాము తమ బాధ్యత తీరిపోయిందన్న చందముగా వ్యవ హరిస్తున్నారని పలువురు పేర్కొం టున్నా రు.ఇప్పటికైనా సంబంధిత వ్యవ సాయ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని ఆయా గ్రామాల పరిధి లోని రైతు సేవా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు పనితీరు మెరుగుపడేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు భగవద్గీత పారాయణం చేయాలి

**- సకల జీవరాసులకు శ్రీ కృష్ణుడు భగవద్గీతను బోధించారు - త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి అధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు - మక్కువ మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన ప్రచారం**



**మక్కువ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** భగవద్గీతను ప్రతి ఒక్కరు చదివి అందులో శ్రీకృష్ణ భగవానుడు అందించిన జ్ఞానాన్ని పొందాలని , భగవద్గీత జ్ఞానం ప్రతి మనిషికి సంబంధించింది. ఐదు వేల సంవత్సరాలకు పూర్వం భగవద్గీత జ్ఞానం వెలువడిందని త్రైత సిద్ధాంత బోధన సమితి , హిందూ జ్ఞాన వేదిక బొబ్బిలి కమిటీ అధ్యక్షులు సి హెచ్ అప్పలనాయుడు ప్రబోధించారు . మంగళ వారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర, కవిరిపల్లి , సన్యాసిరాజపురం ,(మరిపివలస) తదితర గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత , అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాల జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత బోధన సమితి , హిందూ జ్ఞాన వేదిక బొబ్బిలి సమితి అధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ.. భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమైందని సూచించారు. భగవద్గీత ప్రతి మనిషికి సంబంధించిన మహోన్నతమైన గ్రంథం అని ఈ సందర్భంగా తెలిపారు. నేటికీ ఐదు వేల సంవత్సరాలకు పూర్వం భగవద్గీత వెలువడందని ఆయన తెలిపారు. నాడు భూమీద నివసించే మానవజాతి అంతా ఒకే సమాజంగా జీవించేవారని ఆయన స్పష్టం చేశారు. నాడు మతాలు కులాలు లేనందున భగవద్గీత ను శ్రీకృష్ణ భగవానుడు బోధించడం జరిగిందన్నారు. సకల జీవరాశులకు శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతను బోధించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలోనే భగవద్గీతను ప్రతి వ్యక్తి చదవాలని , అందులో శ్రీకృష్ణ భగవానుడు ప్రబోధించే జ్ఞానాన్ని గ్రహించాలని ఆయన కోరారు. శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి బొబ్బిలి కమిటీ అధ్యక్షులు, సభ్యులు సిహెచ్ అప్పలనాయుడు తో పాటు , వెంకటరావు , ఉమ, ఆదిలక్ష్మి , గణపతి తదితరులు పాల్గొన్నారు.

# దీనజనోద్ధారకులు డాక్టర్ అంబేద్కర్, డాక్టర్. జగజ్జీవన్ రామ్

**- నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**పార్వతీపురం, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** దీన జనోద్ధారకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కొనియాడారు. అనంతపురం జిల్లా మడకశిరలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయచంద్ర ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పౌరుల తలరాతను మార్చిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలను ప్రతిష్టింపచేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అదృష్టవంతులని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా ప్రపంచప్రఖ్యాతి గాంచారని, ఆయన అందించిన రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్యానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. భారతదేశం శతాబ్దికాలంగా ధృడంగా నిలవడానికి కారణం అంబేద్కర్ అందించిన శక్తివంతమైన రాజ్యాంగమే కారణమని వెల్లడించారు. అలాగే బడుగుబలహీన వర్గాలను తన రచనల ద్వారా చైతన్యవంత చేసారని పేర్కొన్నారు. అలాగే జగజ్జీవన్ రామ్ బడుగు బలహీనవర్గాల కోసం అనేక కార్య క్రమాలు చేపట్టారని తెలిపారు. వారు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# పాడి పశువుల కోసం రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాడి పశువుల కోసం రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని మండల పరిధిలోని ఉల్లి భద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడించారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులు తమ పశువులను సురక్షితమైన మరియు పొడి ప్రదేశాలలో ఉంచాలని పేర్కొన్నారు అదేవిధంగా తగినంత ఆహారము మరియు నీరును అందించాల్సిన ఉందని అదే విధముగా చెట్లకు, కరెంటు స్తంభాలు, విద్యుత్తు తీగలకు దూరంగా ఉంచాలని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.పశువులను బలమైన సురక్షితమైన షెడ్లలో కట్టాల్సి ఉందని పేర్కొన్నారు. పశువులకు సరిపడా గడ్డి దానా వంటివి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.లేగ దూడలు చలి బారిన పడకుండా వెచ్చని వాతావరణం కల్పించాల్సి ఉందని చెప్పారు. వాతావరణ శాఖ వారి సూచనలకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులను పాటించాల్సి ఉందని పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ కుమార్ తెలిపారు.

# దుగ్గేరు ఆడారి గెడ్డ కాజ్ వే ను పరిశీలించిన ఎస్ పి



**మక్కువ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మక్కువ మండలం లో గల దుగ్గేరు సమీపంలో గల ఆడారిగెడ్డ కాజ్ వే ను జిల్లా ఎస్పి , మాధవరెడ్డి మంగళవారం పరిశీలించారు. ముందుగా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆడారు గెడ్డ కాజ్ వే పై వరద ప్రవాహం ఉదృతంగా ప్రవహిస్తుంది. ఇటీవల ఆడారు గెడ్డ ఉదృతంగా ప్రవహిస్తున్న సమయంలో కాజ్ వే దాటుతుండగా ఇద్దరు గిరిజనులు నదిలో కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏ విధమైన ప్రాణహాని జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో భాగంగా పోలీస్ శాఖ కాజ్ వే పై రాకపోకలు నివారించేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడమేగాక, గస్తీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలోనే ఇక్కడ పరిస్థితులు తెలుసుకొనేందుకు ఎస్పి మాధవరెడ్డి స్వయంగా పరిశీలించారు. తూఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిస్తున్న నేపథ్యంలో ఆడారు గెడ్డ మరింత ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉంది. ఈ కారణంగా కాజ్ వే పైనుంచి రాకపోకలు సాగించవద్దని ఈ సందర్భంగా ఎస్పీ గిరిజనులకు సూచించారు. నది ఉధృతి తగ్గేవరకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా మక్కువ ఎస్ఐ , ఎం వెంకటరమణకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ , మక్కువ ఎస్ఐ , ఎః వెంకటరమణ ,పనసభద్ర గ్రామ కార్యదర్శి పోలినాయుడు , సర్పంచ్ ప్రతినిధి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అధికారులందరు అందుబాటులో ఉండాలి



**పాలకొండ, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మొంతా తుఫాన్ నేపథ్యంలో మన్యం జిల్లా మండల ప్రత్యేక అధికారిగా నియమింతమైన మన్మథరావు పాలకొండ డివిజన్ పరిధిలో పర్యటించారు. అన్న వరం గ్రామంలో పాలకొండ తహసీల్దార్ రాధాకృష్ణ మూర్తి, ఎస్సై ప్రయెగా మూర్తి ఆయన వెంట పర్యటించారు. తుఫాన్ ఉదృతం అవుతున్న నేపథ్యంలో నేడు తీరం దాటానున్న సమయంలో మొంతా తుఫాన్ ప్రభావం మరింత ఉదృతం కానుందని మరో 72 గంటలపాటు వర్షప్రభావం కూడా ఉండనున్న నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేసారు. సబ్ కలెక్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు